TGTEL/25/A0880

# నమస్తే భారత్

తెలుగు దినపత్రిక

NAMASTHE BHARAT TELUGU DAILY

న్యాయమిత్ర న్యూస్ దినపత్రిక

నమస్తే భారత్ తెలుగు దినపత్రిక NAMASTHE BHARAT TELUGU DAILY

మన సమాజంలో జరుగుతున్న న్యాయపరమైన, చట్టపరమైన మరియు సామాజిక సమస్యలపై సందేహాలు మరియు పరిష్కారం కొరకు ఒక నిబద్ధతతో కూడిన సంబంధిత సమస్యలకు అనుభవజ్ఞులైన న్యాయనిపుణుల సహకారంతో పరిష్కార వేదికగా నమస్తే భారత్ మరియు న్యాయమిత్ర వేదికగా నిలుస్తుంది. అలాగే ప్రభుత్వ విభాగంలో నెలకొనియున్న అన్ని సమస్యలకు పరిష్కార మార్గం చూపుతుంది. మీకు మరియు మీ చుట్టు పక్కల వారి హక్కుల ఉల్లంఘనలను, మీకు జరిగిన అన్యాయం గురించి ఫిర్యాదులను మరియు వాటికి సంబంధించిన సమాచారాను, సాక్ష్యాలతో మాకు తెలియపరచగలరు

- ఎడిటర్ డెస్క్ - 9490617666

మల్కాజిగిరి సంపుటి : 01 సంచిక : 61 బుధవారం, మార్చి 25, 2026, పేజీలు - 08 వెల : 4/-

## అందరి సహకారంతో హైదరాబాద్‌ను
# అద్భుత నగరంగా తీర్చిదిద్దుదాం




**హైదరాబాద్:** హైదరాబాద్ నగర అభివృద్ధి, ట్రాఫిక్ సమస్యలు, ప్రాజెక్టుల అమలు అంశాలపై శాసనసభలో సుదీర్ఘ చర్చ జరిగింది. ప్రశ్నోత్తరాల సమయంలో బీఆర్ఎస్ సభ్యుల ప్రశ్నకు ముఖ్యమంత్రి తరపున మంత్రి శ్రీధర్ బాబు సమాధానం ఇచ్చారు. హైదరాబాద్ నగరాన్ని అద్భుతంగా తీర్చిదిద్దేందుకు అందరి సహకారంతో కృషి చేస్తామని పేర్కొన్నారు. మూసీ విషయంలో బీఆర్ఎస్ రాజకీయం చేస్తోందని అన్నారు. రూ. 16 వేల కోట్లతో నగరంలో పనులు చేస్తున్నట్లు చెప్పారు. హైదరాబాద్ అభివృద్ధిపై ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందని విమర్శించిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు రెండేళ్లలో కేవలం రూ. 122 కోట్లు ఖర్చు చేస్తే పనులు ఎప్పుడు పూర్తవుతాయని ప్రశ్నించారు.భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా ప్రణాళికలు : రాజధాని నగర అభివృద్ధి, ప్రాజెక్టుల అమలు అంశాలపై రాష్ట్ర శాసనసభలో సుదీర్ఘ చర్చ జరిగింది. దీనిలో సభ్యుల ప్రశ్నకు మంత్రి శ్రీధర్ బాబు సమాధానం ఇచ్చారు. హెచ్-సిటీ కింద రూ. 7,032 కోట్ల అంచనాతో 26 పనులతో పాటు రూ. 1,500 కోట్లతో 49 లింక్ రోడ్లు, రూ. 7,406 కోట్లతో మూడు ఎలివేటెడ్ కారిడార్లకు ఆమోదం ఇచ్చినట్టు వెల్లడించారు. రెండేళ్లలో రూ. 122 కోట్లు ఖర్చు చేశామన్నారు. 2026-27లో రూ. 2250 కోట్లు ఖర్చు చేస్తామని స్పష్టం చేశారు. నగరంలో ట్రాఫిక్ సమస్యలను దృష్టిలో పెట్టుకుని భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని అన్నారు.బీఆర్ఎస్ ఎమ్మెల్యేల విమర్శలు : అయితే బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు. హైదరాబాద్ నగరంపై ప్రభుత్వానికి ఇంత నిర్లక్ష్యం ఎందుకని ప్రశ్నించారు. బీఆర్ఎస్ హయాంలో ఎస్?ఆర్?డీపీ ద్వారా ట్రాఫిక్‌ను 30 నుంచి 40 శాతం వరకు తగ్గించామని ఎమ్మెల్యే కేపీ వివేకానంద గౌడ్ పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రూ. 16 వేల కోట్ల పనులు ప్రారంభించి, 26 నెలల్లో కేవలం రూ. 120 కోట్లు మాత్రమే ఖర్చు చేయడం ఏమిటని ప్రశ్నించారు.ట్రాఫిక్ సమస్య పరిష్కారంపై దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్న ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి మూసీపై ఈస్ట్-వెస్ట్ కారిడార్ అభివృద్ధి చేస్తే రద్దీ తగ్గుతుందని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ఖర్చు చూస్తే పనులు తమ మనవళ్లు చూస్తారేమోనని విమర్శించారు. నగరంలో రోడ్లు దారుణంగా తయారయ్యాయని ముఠా గోపాల్ తెలిపారు. పాత పనులను రద్దు చేసి కొత్త టెండర్ల పేరుతో ఆలస్యం చేస్తున్నారని సబితా ఇంద్రారెడ్డి తెలిపారు.ప్రోటోకాల్ పాటించడం లేదు : బీఆర్ఎస్ హయాంలో చేపట్టిన పనులను కాంగ్రెస్ తమవిగా చెప్పుకుంటోందని తలసాని శ్రీనివాస్ యాదవ్ విమర్శించారు. అభివృద్ధి నిధులు ఇవ్వడం లేదని, ప్రోటోకాల్ పాటించడం లేదని అన్నారు. జవహర్ నగర్ డంప్ యార్డ్ సమస్యను ప్రస్తావించిన మల్లారెడ్డి ఆ ప్రాంతానికి ప్రత్యేక ప్యాకేజీ ఇవ్వాలని కోరారు. నగరంలో అభివృద్ధి పనులు స్తబ్దుగా ఉన్నాయని, ముఖ్యమంత్రి అధికారిక కార్యక్రమంలో ఎన్నికల్లో ఓటమి పాలైన వారి పేర్లు ఎలా పెడతారని ప్రశ్నించారు.

## పార్టీ వీడొద్దని జీవన్ రెడ్డిని కోరాం



**హైదరాబాద్ :** తెలంగాణ రాజకీయాల్లో సీనియర్ నేత, మాజీ మంత్రి జీవన్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీని వీడనున్నా రనే వార్తలు గత కొన్ని రోజులుగా కలకలం రేపుతున్నాయి. ఈ నేపథ్యంలో టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ స్వయంగా రంగంలోకి దిగారు. జగిత్యాల వెళ్లిన ఆయన, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మరియు ఏఐసీసీ కార్యదర్శి సచిన్ సాకేవత్‌తో కలిసి జీవన్‌రెడ్డితో ప్రత్యేకంగా సమావేశమ య్యారు. పార్టీలో జరుగుతున్న పరిణామాలు, ఆయన ఎదుర్కొ ంటున్న ఇబ్బందుల గురించి సుదీర్ఘంగా చర్చించారు.జీవన్‌రెడ్డికి దాదాపు 43 ఏళ్ల సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉందని, ఆయన తమకు తండ్రి లాంటి వారని మహేశ్‌కుమార్ గౌడ్ కొనియాడారు. రాజకీయాల్లో ఎంతో సీనియారిటీ ఉన్న ఆయన పార్టీకి ఎంతో అవసరమని, కాంగ్రెస్ పార్టీ ఆయన్ను వదులుకోవాలని అనుకోవడం లేదని స్పష్టం చేశారు. ఇటీవల కొన్ని కారణాల వల్ల ఆయన ఇబ్బంది పడ్డ మాట నిజమేనని, అయితే పార్టీని వీడే ఆలోచనను వెనక్కి తీసుకోవాలని తాము కోరినట్లు వెల్లడించారు.కాంగ్రెస్ పార్టీ కోసం ఎన్నో ఏళ్లుగా కష్టపడి పనిచేసిన జీవన్‌రెడ్డి వంటి నాయకులు పార్టీలోనే ఉండాలని అధిష్టానం కూడా కోరుకుంటోందని నేతలు తెలిపారు. త్వరలోనే అన్ని సమస్యలు సర్దుకుంటాయని, జీవన్‌రెడ్డి పార్టీలోనే కొనసాగుతారని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. సీనియర్ నేతను బుజ్జగించేందుకు రాష్ట్ర స్థాయి నేతలు స్వయంగా వెళ్లడం ఇప్పుడు రాజకీయ వర్గాల్లో ఆసక్తికరంగా మారింది.

## ఇరాన్ కొత్త సెక్యూరిటీ చీఫ్‌గా మహమ్మద్ జోల్‌ఘాద్



**ఇరాన్ :** పశ్చిమాసియాలో భీకర పోరు కొనసాగు తోంది. ఇరాన్ కు చెందిన ఇస్లామిక్ రివల్యూ షనరీ గార్డ్ కోర్ తమ ప్రతీకార దాడులను మరింత తీవ్రతరం చేసింది. ఇజ్రాయెల్‌లోని కీలక ప్రాంతాలతో పాటు, పశ్చిమాసియాలోని పలు అమెరికా సైనిక స్థావరాలను ఇరాన్ లక్ష్యంగా చేసుకుంది.సౌదీ అరేబియాలోని చమురు నిక్షేపాలున్న తూర్పు ప్రావిన్స్‌ను లక్ష్యంగా చేసుకుని ఇరాన్ ప్రయోగించిన 19 డ్రోన్లను సౌదీ రక్షణ బలగాలు ధ్వంసం చేశాయి. బహ్రెయిన్‌లో క్షిపణి హెచ్చరిక సైరన్లు మోగాయి. డ్రోన్ దాడుల కారణంగా బహ్రెయిన్‌లో అమెజాన్ వెబ్ సర్వీసెస్‌కు తీవ్ర అంతరాయం కలిగింది.

## ఈవీ వాహనాలపై 20 శాతం
# డిస్కౌంట్



**హైదరాబాద్, మార్చి 24:** హైదరాబాద్ నగరంలో వాతావరణ కాలుష్యాన్ని నివారించేందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం చర్యలు చేపటిందని తెలంగాణ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. అందుకోసం ఎలక్ట్రిక్ వాహనాలు (ఈవీ) తీసుకువస్తున్నట్లు తెలిపారు. రూ. 1000 కోట్ల ఆదాయం నష్టమైనా ఈవీ వాహనాలు తీసుకొస్తున్నామని వివరించారు. మంగళవారం హైదరాబాద్‌లో మంత్రి పొన్నం ప్రభాకర్ విలేకర్లతో మాట్లాడుతూ.. కాలుష్యాన్ని నివారించాలనే ఉద్దేశ్యంతోనే ఈ కార్యక్రమాన్ని తీసుకొచ్చామన్నారు. తెలంగాణ ప్రభుత్వంలో పని చేస్తున్న ఉద్యోగులకు ఈవీ వాహనాలపై 20 శాతం డిస్కౌంట్ ఇస్తున్నామని ప్రకటించారు.తెలంగాణ కాలుష్య రహిత రాష్ట్రంగా ఉండాలని ప్రయత్నిస్తున్నామని.. అందుకోసం ఈ ప్రయత్నం తీసుకువచ్చామని మంత్రి పొన్నం తెలిపారు. ఈవీ ఆటోలతోపాటు బస్సులను సైతం తీసుకుని వస్తున్నామన్నారు. నగరాన్ని క్యూర్ చేయాలని ఈ కార్యక్రమం చేపట్టామని వివరించారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణలో ఈవీ వాహనాలకు సబ్సిడీ ఇస్తున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. దేశంలోని వివిధ ప్రధాన నగరాలు.. తీవ్ర కాలుష్యంలో చిక్కుకున్న సంగతి తెలిసిందే. వాహనాల నుంచి వెలువడే కాలుష్యం వల్లే ఈ విధంగా తయారవుతున్నాయని ఇప్పటికే పలు అధ్యాయనాల ద్వారా వెల్లడైంది. ఈ నేపథ్యంలో వాహన కాలుష్యాన్ని అరికట్టేందుకు రేవంత్ రెడ్డి సర్కార్ ఈ నిర్ణయం తీసుకుంది.

## పశ్చిమాసియాలో యుద్ధ పరిస్థితులను
# గమనిస్తున్నాం



**న్యూ ఢిల్లీ :** పశ్చిమాసియా యుద్ధం వల్ల ప్రపంచవ్యాప్తంగా తీవ్రమైన ఇంధన సంక్షోభం ఏర్పడిందని ప్రధాని నరేంద్ర మోదీ తెలిపారు. భారత్‌లో కూడా పరిస్థితి ఆందోళనకరంగానే ఉంద న్నారు. పశ్చిమాసియా యుద్ధంతో ఏర్పడిన పరిస్థితులు, ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలపై ప్రధాని మోదీ రాజ్యసభలో ఓ ప్రకటన చేశారు. యుద్ధం వాణిజ్య మార్గాలపై ప్రభావం చూపడమే కాకుండా పెట్రోల్, డీజిల్, గ్యాస్ సరఫ రాకు అంతరాయం ఏర్పడిం దన్నారు. పశ్చిమాసి యా యుద్ధం ప్రభావం దేశంపై సాధ్యమైనంత వరకు తక్కువ ఉండేలా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు ప్రధాని మోదీ తెలిపారు. వర్తమాన సంక్షోభం ప్రపంచ ఆర్థికవ్యవస్థపై ప్రభావం చూపి ంది. పశ్చిమాసియాలో జరిగిన నష్టం నుంచి తేరుకోవటానికి ప్రపంచానికి చాలా సమయం పట్టనుంది. భారత్‌పై తక్కువ ప్రభావం ఉండేలా నిరంతరం ప్రయత్నాలు చేస్తున్నాం. స్వల్ప, మధ్య, దీర్ఘకాల ప్రభావాలపై యుద్ధప్రాతి పదికన పనిచేస్తోంది. కరోన సమయంలో ఎంపవర్ గ్రూప్‌లను ఏర్పాటు చేసినట్లుగానే ఏడు గ్రూప్‌లను ఏర్పాటు చేశాం. ఈ గ్రూప్‌లు సప్లయి సరఫరా, పెట్రోల్, డీజిల్, ఫర్టిలైజర్, గ్యాస్, ధరల పెరుగుదల అంశాలపై త్వరగా నిర్ణయం తీసుకునేలా పనిచేస్తాయి. ఎరువుల సరఫరాకు ఇబ్బంది లేకుండా ప్రభుత్వం అన్నిచర్యలు తీసుకుంది. ఈ పరీక్షా సమయాన్ని అధిగమించేందుకు రాష్ట్రాల తోడ్పాటు ఎంతో అవసరం. ఈ సంక్షోభ సమయంలో పేదలు, కార్మికులు, వలసదారులపై తీవ్రప్రభావం పడుతుంది. అందువల్ల పీఎం గరీభ్ కల్యాణ్ అన్న యోజన ప్రయోజనం సమయానికి అందించాలి. వలస ప్రజలు పనిచేసే చోటవారి ఇబ్బందులను దూరం చేసేందుకు రాష్ట్రప్రభు త్వాలు చర్యలు తీసుకోవాలి. ఈ సమయంలో బ్లాక్‌మార్కెటింగ్‌కు పాల్పడేవారు యాక్టివ్ అవుతారు. ఇలాంటి ఫిర్యాదులపై వెంటనే చర్యలు తీసుకోవాలి.

## కేంద్రం నిధులపై సభలో బీజేపీ, కాంగ్రెస్
# మాటల యుద్ధం



**హైదరాబాద్:** అసెంబ్లీ సమావేశాల్లో ఇవాళ బీజేపీ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డికి మంత్రి సీతక్క మధ్య మాటల యుద్ధం సాగింది. బడ్జెట్‌పై చర్చ సమ యంలో ఆరు గ్యారంటీల అమలు, వికలాంగులు వితంతుల పెన్షన్ పెంపు విషయంలో మహేశ్వర్ రెడ్డి ప్రభుత్వంపై విరుచుకుపడుతూ తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. కేంద్రప్రభుత్వాన్ని మంత్రులు బద్నాం చేస్తున్నారని, రాష్ట్రానికి కేంద్రం ఎన్ని నిధులు ఇచ్చిందో దానిపై చర్చకు సిద్ధమంటూ సవాల్ చేశారు. ఇచ్చిన హామీలు అమలు చేయకుండా మహిళలను మోసం చేస్తున్నారని, వాటికి సమాధానం చెప్పకుండా దాటవేసే ధోరణి సరికాదని విమర్శించారు.సీతక్క కౌంటర్ వెంటనే స్పందించిన పంచాయితీరాజ్ శాఖ మంత్రి సీతక్క బీజేపీఎల్పీ నేత వాదనలు ఆరోపణలకు కౌంటర్ ఇచ్చారు. పెద్ద పెద్ద మాటలు మాట్లాడుతున్న బీజేపీ గత పది సంవత్సరాలుగా వికలాంగులు, వితంతుల పెన్షన్లు పెంచలేదని ఎదురుదాడికి దిగిన సీతక్క, కేంద్రం చేసిన నల్ల చట్టాలపై రాహుల్ గాంధీ పోరాటంతో వెనక్కి తీసుకున్నారని ఎద్దేవా చేశారు. 16 లక్షల కోట్ల బడా పారిశ్రామికవేత్తలకు రుణమాఫీ చేశారు కానీ, రైతు రుణమాఫీ చేయలేదని సీతక్క విమర్శలు గుప్పించారు. వడ్డీ లేని రుణాల మీద తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని, కానీ తాము రూ. 58 వేల కోట్ల బ్యాంకింగ్ రుణాలు ఇచ్చామని మంత్రి వివరించారు. కేంద్రం ఏ రకంగా మద్దతు ఇవ్వకున్నా ప్రజాసంక్షేమం కోసం నిధులు అధికంగా వెచ్చిస్తున్నామని వెల్లడించారు. కేంద్రంలో ఎనిమిది మంది బీజేపీ ఎంపీలు ఉన్నారు రాష్ట్రం నుంచి నిధులు తెచ్చే బాధ్యత మీకు లేదా అని సూటిగా ప్రశ్నించారు.

## మనది మోదీ వ్యక్తిగత విదేశాంగ విధానంగా
# మారిపోయింది



**న్యూ ఢిల్లీ :** పశ్చిమాసియా సంక్షోభం గురించి ప్రధాని మోదీ చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ మండిపడ్డారు. మన విదేశాంగ విధానం ప్రధాని మోదీ వ్యక్తిగత విదేశాంగ విధానంగా మారిపోయిందని దుయ్య బట్టారు. అంతర్జాతీయ స్థాయిలో ఇదొక హాస్యాస్పదమైన అంశంగా మారిపోయిందని ఎద్దేవా చేశారు. పార్లమెంట్ భవన ప్రాంగణంలో విలేకరులతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఇక, ఇరాన్ వర్సెస్ అమెరికా, ఇజ్రాయెల్? మధ్య జరుగుతున్న యుద్ధాన్ని ఆపేందుకు పాకిస్థాన్ ఒక మధ్యవర్తిగా ఉందని వార్తలు వస్తున్న నేపథ్యంలో రాహుల్, మోదీ సర్కార్?పై విమర్శల వర్షం కురిపించారు.“మన దేశ విదేశాంగ విధానం ప్రధాని మోదీ వ్యక్తిగత విదేశాంగ విధానంగా మారిపోయింది. దీన్ని అందరూ ఓ యూనివర్సల్ జోక్?లా భావిస్తున్నారు. మోదీ ఏం చేయగలరో, ఏం చేయలేరో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్? ట్రంప్?నకు కచ్చితంగా తెలుసు. ప్రధాని రాజీపడితే, మన విదేశాంగ విధానం కూడా రాజీపడినట్లే. ఆయన నిన్న పార్లమెంట్?లో ఏమాత్రం సంబంధం లేని ప్రసంగం చేశారు. వాస్తవానికి ఆయన భారత ప్రధానిగా అనిపించాలి. కానీ ప్రస్తుతం ఆయన ఆ పొజిషన్?లో లేరు. దీని వల్ల ప్రజలు బాధపడాల్సి వస్తోంది. ‘ఎల్?పీజీ, పెట్రోల్ ధరలు పెరగడం ఆరంభం మాత్రమే, పరిస్థితి కొవిడ్ లాగా ఉంటుందని’ మోదీ అంటున్నారు. కానీ కరోనా సమయంలో ఎంత మంది చనిపోయారో, ఎన్ని విషాధాలు జరిగాయో ఆయన మర్చిపోయారు.”

## గ్యాస్ సిలిండర్ల సమస్య కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు
# డ్రామాలాడుతున్నాయి



**హైదరాబాద్, మార్చి 24 :** పశ్చిమాసిమా యుద్ధం ప్రారంభమైన తర్వాత దేశవ్యాప్తంగా గ్యాస్ కొరత ఎక్కువైందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు వ్యాఖ్యానించారు. గన్‌పార్క్ వద్ద బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఆందోళన చేపట్టారు. గ్యాస్ కొరతను వెంటనే పరిష్కరించాలని బీఆర్ఎస్ నాయకులు నిరసన చేపట్టారు. ఈ నిరసనలో కేటీఆర్ పాల్గొని మాట్లాడారు. గ్యాస్ కొరతతో సామాన్య, మధ్యతరగతి ప్రజలు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారని చెప్పుకొచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం రూ. 500లకే సిలిండర్ ఇస్తామని చెప్పడంతో.. ఉజ్వల కొనుగోళ్లు ఆగిపోయాయని తెలిపారు. ఎల్‌పీజీ కోసం ప్రజలు పెద్దఎత్తున్న క్యూలు కడుతున్నారని ప్రస్తావించారు.గ్యాస్ కొరత లేదని కేంద్రం ఎలా చెబుతోంది.కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌లో గ్యాస్ కొరత లేదని.. అంతా బాగానే ఉందని ఎలా చెబుతోందని కేటీఆర్ ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వమేమో పెట్రోలియం కేంద్రం అధీనంలో ఉందని అంటోందని అన్నారు. నాలుగు రాష్ట్రాల్లో ఎన్నికలు ముగిసిన తర్వాత.. అంటే మే 4 తర్వాత సిలిండర్ సైజ్ తగ్గించే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. కొరత లేదని కేంద్రం, సప్లై లేదని రాష్ట్ర ప్రభుత్వాలు చెబుతూ డ్రామాలు ఆడుతున్నాయని ధ్వజమెత్తారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రెండూ కలిపి మధ్యతరగతి ప్రజలను ఇబ్బంది పెడుతున్నాయని ఆగ్రహించారు. ప్రతీ ఇంట్లో సిలిండర్ల సమస్య ఉందన్నారు. ఇంట్లో తన భార్య కూడా గ్యాస్ గురించి అడుగుతోందంటే సమస్య ఎంత తీవ్రంగా ఉందో అర్థమవుతోందని అన్నారు. ఇరాన్‌లో ఇబ్బంది ఉంటే వేరే చోట నుంచి గ్యాస్ సిలిండర్లు తెప్పించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కేటీఆర్ డిమాండ్ చేశారు.

# ప్రభుత్వ పాఠశాలలు, ఆసుపత్రులు నాణ్యమైన సేవలకు ప్రతీకలుగా నిలవాలి : జిల్లా కలెక్టర్ అంకిత్

**నమస్తే భారత్ భద్రాది కొత్తగూడెం బ్యూరో (మూర్తి)**
ప్రభుత్వ పాఠశాలలు, ఆసుపత్రులు ప్రజలకు నాణ్యమైన సేవలు అందించే ఆదర్శ కేంద్రాలుగా నిలవాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అన్నారు . మంగళవారం అన్నపురెడ్డిపల్లి మండలంలో విస్తృతంగా పర్యటించిన ఆయన, ఎర్రగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంతో పాటు అన్నపురెడ్డిపల్లి గ్రామంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి, విద్యా మరియు వైద్య సేవల అమలును సమగ్రంగా పరిశీలించారు. మొదటగా ఎర్రగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్, మందుల గది, ప్రయోగశాల (ల్యాబ్), ఇన్‌పేషెంట్ విభాగం, స్టాక్ రిజిస్టర్, సిబ్బంది హాజరు రిజిస్టర్‌లను పరిశీలించారు. అవుట్‌పేషెంట్ రిజిస్టర్‌ను పరిశీలించి, రోజువారీగా వచ్చే రోగుల సంఖ్యపై సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అవుట్‌పేషెంట్ వార్డులో ఉన్న ఒక బాలుడితో మాట్లాడి, కుక్క కాటు టీకా కోసం వచ్చినట్లు తెలుసుకుని, టీకాలు అందుబాటులో ఉన్నాయా అని విచారించారు. అత్యవసర పరిస్థితుల్లో రోగులను ఏ ఆసుపత్రులకు రిఫర్ చేస్తున్నారో, అంబులెన్స్ సౌకర్యం అందుబాటులో ఉందా అనే అంశాలపై ఆరా తీశారు. తనిఖీ సమయంలో మెడికల్ అధికారి అందుబాటులో లేకపోవడంతో కారణాలను ప్రశ్నించగా క్షేత్రస్థాయిలో పర్యటనలో ఉన్నట్లు సిబ్బంది తెలిపారు, వెంటనే మెడికల్ అధికారిని పిలిచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. కొంతమంది సిబ్బంది యూనిఫాం (అప్రాన్) ధరించకపోవడాన్ని గమనించి, విధి సమయంలో తప్పనిసరిగా నిబంధనలు పాటించాలని సూచించారు. సిబ్బంది డిప్యూటేషన్‌పై అధిక సంఖ్యలో విధులు నిర్వహిస్తున్న విషయాన్ని గుర్తించి, దీనిపై సమగ్ర నివేదిక సమర్పించాలని జిల్లా వైద్య ఆరోగ్య అధికారిని ఆదేశించారు.అనంతరం కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని తనిఖీ చేసిన కలెక్టర్, తరగతి గదులను పరిశీలించి విద్యార్థులతో ముచ్చటించారు. పదవ తరగతి ప్రత్యేక తరగతులను పరిశీలిస్తూ, ఇటీవల జరిగిన ఇంగ్లీష్ పరీక్షపై విద్యార్థులను అడిగి తెలుసుకుని, రాబోయే గణిత పరీక్షకు క్రమబద్ధంగా సిద్ధం కావాలని సూచించారు. ఉపాధ్యాయులు ముఖ్యమైన అంశాలపై దృష్టి సారించి, సులభ పాఠాలను పునరావృతం చేయిస్తూ విద్యార్థులను పూర్తి స్థాయిలో సిద్ధం చేయాలని ఆదేశించారు. విద్యార్థులకు వడ్డించేందుకు సిద్ధంగా





ఉన్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన కలెక్టర్, మెనూ ప్రకారం ఆహారం అందిస్తున్నారా అని తనిఖీ చేశారు. మెనూలో ఉన్న కొన్ని పదార్థాలు లేకపోవడంపై కారణాలు అడిగి తెలుసుకుని, వడ్డించిన ఆహారాన్ని తిని రుచి చూసి నాణ్యతను పరిశీలించారు. వంటల్లో ఉప్పు అధికంగా ఉన్నట్లు గమనించి, సరిపడ మోతాదులో మాత్రమే వినియోగించాలని సూచించారు. విద్యార్థులకు పోషకాహారం అందించాలంటే మెనూ ప్రకారం అన్ని పదార్థాలు తప్పనిసరిగా వండాలని స్పష్టం చేశారు. స్టోర్ రూమ్‌ను పరిశీలించి నిల్వ ఉంచిన ఆహార పదార్థాలు, కూరగాయల నాణ్యతను తనిఖీ చేశారు. ఎండాకాలంలో కూరగాయలు త్వరగా పాడయ్యే అవకాశం ఉన్నందున తాజా, నాణ్యమైన కూరగాయలను మాత్రమే వినియోగించాలని ఆదేశించారు. మెనూలో ఉన్న బీట్‌రూట్, పాలకూర అందుబాటులో లేకపోవడంపై ప్రశ్నించారు. కిచెన్ గార్డెన్ ఏర్పాటు గురించి విచారించి, ఆర్ ఓ ప్లాంట్ నుంచి వచ్చే వేస్ట్ వాటర్‌ను శుభ్రత పనులకు వినియోగించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పాఠశాలలో ట్యాపుల లీకేజీ గమనించి వెంటనే మరమ్మతులు చేపట్టాలని ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ... ప్రభుత్వ విద్యాసంస్థలు ఆరోగ్య కేంద్రాలు ప్రజలకు నాణ్యమైన సేవలు అందించే ముఖ్య కేంద్రాలని తెలిపారు . విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు పోషకాహారం, పరిశుభ్ర వాతావరణం కల్పించడం అత్యవసరమని తెలిపారు. పదవ తరగతి విద్యార్థులు క్రమబద్ధంగా చదువుతూ ఉత్తమ ఫలితాలు సాధించాలని, ఉపాధ్యాయులు వారికి సమగ్ర మార్గదర్శనం అందించాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రతి రోగికి సమయానుకూలంగా వైద్య సేవలు, ఔషధాలు అందుబాటులో ఉండేలా చూడాలని, టీకాలు మరియు అత్యవసర మందులు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. అత్యవసర పరిస్థితుల్లో రోగులను వేగంగా ఉన్నత స్థాయి ఆసుపత్రులకు తరలించేలా అంబులెన్స్ సేవలు సిద్ధంగా ఉండాలని, రిఫరల్ వ్యవస్థను సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. సిబ్బంది విధుల్లో క్రమశిక్షణ పాటిస్తూ యూనిఫాం నిబంధనలు తప్పనిసరిగా అమలు చేయాలని, బాధ్యతాయుతంగా సేవలు అందించాలని హెచ్చరించారు. ప్రజలకు మెరుగైన విద్యా, వైద్య సేవలు అందించడంలో ఎలాంటి నిర్లక్ష్యం సహించబోదని, లోపాలు గుర్తించిన పక్షంలో కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ అంకిత్ స్పష్టం చేశారు. ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట మెడికల్ అధికారి ప్రియాంక, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శారద, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ టిబి దినోత్సవం సందర్భంగా కోటకొండలో ర్యాలీ



**నమస్తే భరత్,,24/3/2026/నారాయణపేట మండలం**
కోటకొండ గ్రామంలో ప్రపంచ టిబి దినోత్సవ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుండి కోటకొండ భగత్ సింగ్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించడం జరిగింది అన్నారు డాక్టర్ నరసింహారావు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీవీ ప్రబలకుండా ఉండాలంటే వ్యక్తిగత శుభ్రతతో పాటు పరిసరాల శుభ్రత ఉంచుకోవాలని, అలాగే రెండు వారాల కంటే ఎక్కువ దగ్గు జ్వరం వల్ల నొప్పులాంటి ఉంటే వెంటనే ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పరీక్ష చేసుకోవాలని ఒకవేళ అందులో టిబి అని నిర్ధారణ అయితే వారికి కావాల్సిన పూర్తి స్థాయిలో మందులు ఆరోగ్య కేంద్రంలో ఉన్నాయని అన్నారు, అలాగే ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వారికి కావాల్సిన ఆహార పదార్థాలు ఇవ్వడం జరుగుతుందన్నారు, ప్రజలందరూ తప్పకుండా వ్యాధి ప్రబలకుండా ఉండాలంటే వ్యక్తిగత శుభ్రత పరిసరాల శుభ్రత పాటించాలని సూచించారు, కార్యక్రమంలో డాక్టర్ మొహమ్మద్ మంజూర్, డాక్టర్ చందన, డాక్టర్ శృతి, డాక్టర్ విరోజా డాక్టర్ వినోద్ , సూపర్వైజర్లు, లక్ష్మి, సరస్వతి, ల్యాబ్ టెక్నీషియన్ దశరథ్,ఏఎన్ఎం లు ఆశ వర్కర్లు పాల్గొన్నారు

## ఇంటర్ గిరిజన గురుకుల సి.ఓ.ఈ కళాశాలల ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం: ప్రిన్సిపాల్ ఏ.పద్మావతి

**నమస్తే భారత్: భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో (మూర్తి)**తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల విద్యాసంస్థల్లో (2026-27)విద్యా సంవత్సరంకు గాను ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం సి.ఓ.ఈ కళాశాలలో ప్రథమ సంవత్సరం ప్రవేశాల కోసం నోటిఫికేషన్ విడుదలైనట్లు భద్రాచలం గిరిజన గురుకుల కళాశాల సిఓఈ (బాలికల) ప్రిన్సిపాల్ ఏ.పద్మావతి ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపీసీ,బైపీసీ గ్రూపుల్లో ప్రవేశాల కోసం రాష్ట్రంలోని గిరిజన గురుకుల విద్యాలయాల సంస్థ పరిధిలో ఉన్న సిఓఈ కాలేజీలో ప్రవేశ పరీక్ష ఏప్రి 19వ తేదీన జరగనున్నట్లు వెల్లడించారు. సిఓఈలో ప్రవేశాల కోసం మార్చి 12 నుంచి ఏప్రిల్ 7 వరకు్ స్త్రషతీవఱం్ వశ్రీఖఅస్త్రుఱఖ. స్త్రశీజ. ఱఅ సైట్ లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ విద్యా సంవత్సరం 10 వ తరగతి చదివిన భద్రాద్రి కొత్తగూడెం,ఖమ్మం జిల్లాల గిరిజన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ కోరా

# ఉయ్కే సింధుకు మహిళా సమితి ఆధ్వర్యంలో ల్యాప్టాప్ అందజేయడం చాలా సంతోషకరము: ఐటీడీఏ పిఓ, బి రాహుల్



**నమస్తే భారత్ భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో (మూర్తి)**
ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ చదువుపై ఉన్న మక్కువతో కష్టపడి చదివి ఎంబీబీఎస్ చదువుతూ తన కలలను నిజం చేసుకునేందుకు కృషి చేస్తున్న ఉయ్కే సింధుకు మహిళా సమితి ఆధ్వర్యంలో ల్యాప్టాప్ అందజేయడం చాలా సంతోషకరమని ఈ సందర్భంగా సమితి మహిళా సభ్యులను అభినందిస్తున్నట్లు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. మంగళవారం నాడు తన ఛాంబర్ లో మహిళా సమితి సభ్యులు పీవో చేతుల మీదుగా వికె సింధు తల్లిదండ్రులు వెంకటలక్ష్మి మరియు బాబు లకు లాప్టాప్ ను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ఆమె చదువుపై ఉన్న ఆసక్తి ఎంతో గొప్పదని, మహిళా సమితి సభ్యులు బాలిక యొక్క కూతుహలాన్ని చదువుపై ఉన్న ఆసక్తిని గమనించి లాప్టాప్ ను అందించడానికి ముందుకు వచ్చారని ఆయన అన్నారు. లాప్టాప్ అందించడం ద్వారా ఆమెకు చదువులో మరింత సౌలభ్యం కలుగుతుందని, ప్రస్తుతం మెడికల్ విద్యలో




డిజిటల్ సదుపాయాలు చాలా ముఖ్యమని, ఈ ల్యాప్టాప్ ద్వారా ఆమె ఆన్లైన్ క్లాసులు మెసేజ్ చేయడానికి సులభం అవుతుందని, భద్రాచలం మనిలా సమితి చేస్తున్న ఇటువంటి సేవలు చాలా అభినందనీయమని, ఇలాంటి సేవా కార్యక్రమాలు మరి ఎంతోమంది పేద విద్యార్థిని విద్యార్థులకు ఆదర్శంగా నిలుస్తాయని అన్నారు. పేద విద్యార్థులకు విద్యలో సహాయం చేయడం సమాజ అభివృద్ధికి దోహదం చేస్తుందని, ఈ విద్యార్థిని భవిష్యత్తులో మంచి డాక్టర్ గా ఎదగాలని ఆశిస్తున్నట్లు ఆయన అన్నారు. సమితి సభ్యులందరి సేవా భావం మరింత విస్తరించాలని కోరుకుంటూ ఇలాంటి కార్యక్రమాలు సమాజంలో మార్పులు తీసుకువస్తాయని, ఈ సహాయం ఆమె జీవితంలో ఒక ముఖ్యమైన మలుపుగా నిలుస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, బి ఎం ఎస్ వైస్ ప్రెసిడెంట్ కిరణ్ జి, కార్యదర్శి మాధవి మురళీకృష్ణ, సుభాషిని చంగల్ రావు మరియు సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## హెల్త్ క్యాంపు ను సద్వినియోగం చేసుకోవాలి



**దుబ్బాక :నమస్తే భారత్**
ఉచిత హెల్త్ క్యాంపు ను సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ గుర్రాల శ్రీనివాస్ తెలిపారు సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలం తిమ్మాపూర్ గ్రామం లో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా 2026 మార్చి 25న ఉదయం 10గంటల నుండి12,గంటల వరకు ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహిస్తున్నారని తెలిపారు . ఈ వైద్య శిబిరానికి స్త్రీల వ్యాధులకు సంబంధించిన వైద్య నిపుణులు, చిన్నపిల్లల వ్యాధులకు, సాధారణ వ్యాధులకు, ఎముకల వ్యాధులకు, కంటి సంబంధిత వ్యాధులకు, దంత సంబంధిత వ్యాధుల వైద్య నిపుణులు అందుబాటులో ఉంటారని, కావున సర్పంచులు,ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శులు, ప్రజలు, పాల్గొనగలరని కోరారు

# ఖానాపురంలో టీబీ డే అవగాహన కార్యక్రమం

**ఖానాపురం మార్చి24 (నమస్తే భారత్ ) :**
వరంగల్ జిల్లా ఖానాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి డాక్టర్ జ్యోతి ఆధ్వర్యంలో టీబీ డే అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ జ్యోతి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మార్చి 24నప్రపంచ క్షయ వ్యాధి నిర్మూలన దినోత్సవం గా జరుపుకుంటారని వివరించారు. ఈ టీబీ డే సందర్భంగాప్రపంచంలోనే అత్యంత ప్రాణాంతకమైన అంటువ్యాధి అయిన క్షయ వ్యాధి వల్ల కలిగే వినాశకరమైన ఆరోగ్య మరియు ఆర్థిక ప్రభావం గురించి అవగాహన కల్పించడమే ఈరోజు ప్రత్యేకతఅనితెలిపారు. 1882 లోడాక్టర్ రాబర్ట్ కోచ్ క్షయ వ్యాధిని కలిగించే బ్యాక్టీరియాను కనుగొన్న జ్ఞాపకార్థం ప్రపంచవ్యాప్తంగా టీబీ డేజరుపుకుంటారన్నారు. 2026 సంవత్సరాన్ని మనం క్షయ వ్యాధిని అంతం చేయగలం ,దేశాల నాయకత్వంలో సమాజాల శక్తితో అనే నినాదంతో అవగాహన కార్యక్రమాలను జరుపుకుంటారని తెలిపారు.
ప్రపంచ ఆరోగ్య సంస్థ 2030వరకు ప్రపంచవ్యాప్తంగా టీబీ నిర్మూలన చేయాలనే సంకల్పంలో భాగంగా భారత ప్రభుత్వం ఇంకా ముందుగానే టీబీ ముక్త్ భారత్ కావాలని టీబీ ముక్త్ అభియాన్ అనే ప్రోగ్రాం పేరిట 2022లోనే కార్యక్రమాన్ని ప్రారంభించారన్నారు. క్షయ, మిత్ర వంటి పథకాల ద్వారా పోషకాహార మద్దతు, ఉచిత చికిత్స, మరియు కమ్యూనిటీ భాగస్వామ్యంతో రోగులకు సహాయం చేస్తుంది రెండు వారాలకు పైగా దగ్గు,రక్తంతో కూడిన దగ్గు, బరువు తగ్గడం రాత్రి చెమటలు కల్లె(స్ఫుటం) పట్టడం లక్షణాలు గా ఉంటాయని, పరీక్ష ద్వారా ఛాతీ ఎక్సరే ద్వారా నిర్ధారణ చేస్తారన్నారు. టీబీ



అని నిర్ధారణ అయినట్లయితే ఆరు నెలల మందులు వాడటం ద్వారా మంచి పోషకాహారం తీసుకున్న ట్లయితే టీబి నిపూర్తిగా నివారించవచ్చునన్నారు. టీబి వ్యాధి పూర్తిగా నయం అయ్యే వ్యాధి అని సమయానికి చికిత్స చేసుకోవాలని వ్యాధి లక్షణాలు ఎవరికైనా ఉంటే వైద్య సిబ్బందిని సంప్రదించాలని వివరించారు. ఈకార్యక్రమంలో పల్లె డాక్టర్లు కల్పన, సునీత,ఫార్మసీ ఆఫీసర్ శ్రీనివాస్ చారి నర్సింగ్ ఆఫీసర్స్ చిన్ని, హేమలత, సబిత హెల్త్ సూపర్వైజర్స్ దామోదర్ రెడ్డి, దేవిక ,హెల్త్ అసిస్టెంట్స్ గొడిశాల భాస్కర్, వినోద,విజయ, రజిత,సుజాత,రమ్య,మోక్ష మేరీవైద్యసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మరిపెడ సిఐటియు ఆధ్వర్యంలో సిడిపిఓ కు వినతి పత్రం

## - సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి సమ్మెట రాజమౌళి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు




**నమస్తే భారత్ :-మరిపెడ** అంగన్వాడీలకు విధి నిర్వహణల పనులే కాకుండా బిఎల్వోలుగా అదనపు డ్యూటీలు వేస్తున్నారని వాటినుండి మినహాయింపులు ఇవ్వాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి సమ్మెట రాజమౌళి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మరిపెడ మండల కేంద్రంలోని స్థానిక ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయంలో సిడిపిఓ మంగమ్మకు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా రాజమౌళి మాట్లాడుతూ అంగన్వాడీలు చాలీచాలని వేతనాలతో విధులు నిర్వహిస్తున్నారని ప్రభుత్వాలు వారికి కనీస వేతనాలు అమలు చేయకుండా గొర్రెత్వక బెత్తడే అన్న చందంగా జీతాలతో గడుపుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అంగన్వాడీల డ్యూటీలో కాకుండా ప్రభుత్వం వివిధ సర్వేలకు వారితో వెట్టి చాకిరి చేయించుకుంటుందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు దుండి వీరన్న, అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా కార్యదర్శి హిమబిందు, ప్రాజెక్టు అధ్యక్షురాలు లలిత, ప్రధాన కార్యదర్శి కుమ్మరి కుంట్ల జ్యోతి, కోశాధికారిగా జ్యోతి, రమ, శ్రావణి, లీలాబాయి , ఉమా, స్వర్ణ, సుహాసిని,తదితరులు పాల్గొన్నారు

# అధికారి ఉంటే ఆగుతాయి..లేకపోతే వెళ్ళిపోతాయా?టేకులపల్లి బస్ స్టాప్ సమస్యపై కాంగ్రెస్ సీనియర్ నేత ఫైర్



**నమస్తేభారత్:టేకులపల్లి,మార్చి24**

టేకులపల్లి మండల కేంద్రంలోని అత్యంత పురాతనమైన'పై సెంటర్'బస్ స్టేషన్ వద్ద ఆర్టీసీ బస్సులు ఆపకపోవడం పట్ల ఇల్లందు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుండా నరసింహారావు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.గతంలో ఇక్కడ ఒక అధికారి పర్యవేక్షణ ఉన్న సమయంలో బస్సులు క్రమబద్ధంగా ఆగేవని,కానీ ప్రస్తుతం పర్యవేక్షణ లోపించడంతో ప్రయాణికులు నడిరోడ్డుపై నానా ఇబ్బందులు పడుతున్నారని ఆయన మండిపడ్డారు.గత కొన్ని రోజులు ఇక్కడ అధికారి విధుల్లో ఉన్నప్పుడు బస్సులు క్రమం తప్పకుండా ఆగేవని,ఆయన వెళ్ళిపోయిన తర్వాత డ్రైవర్లు కనీసం బస్ స్టాప్ వైపు చూడటం లేదని నరసింహారావు గారు విమర్శించారు.డ్రైవర్లు"మెయిన్ సెంటర్ లో ఆపుతాం,అక్కడే దిగండి"అనడం వల్ల వృద్ధులు,మహిళలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని గుర్తు చేశారు.ఇది పూర్వ కాలం నాటి బస్ స్టేషన్ అని,ఇక్కడ ఆర్టీసీ సంస్థ తరపున పర్యవేక్షణ ఉండటం ఎంతో అవసరమని ఆయన అభిప్రాయపడ్డారు.పర్యవేక్షణ లేకపోవడం వల్ల ఈ స్టేషన్ ఉనికి కోల్పోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.ఆర్టీసీ సంస్థ ఇక్కడ యధావిధిగా కొనసాగేలా,ఒక అధికారిని శాశ్వతంగా నియమించి బస్సులు ఖచ్చితంగా ఆగేలా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.ప్రజల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన బస్ స్టాప్‌లో బస్సులు ఆపకపోవడం చాలా బాధాకరం.వెంటనే ఆర్టీసీ ఉన్నతాధికారులు స్పందించి పై సెంటర్ బస్ స్టేషన్‌లో బస్సులు ఆగేలా చూడాలి.లేనిపక్షంలో ప్రయాణికులతో కలిసి ఆందోళన చేపట్టాల్సి వస్తుంది" అని ఆయన హెచ్చరించారు.

# ఎలక్షన్లు అయిపోతే తిరిగి చూడరు – తండాకు రోడ్డు వేయలేదని గిరిజనుల వంటావార్పు




దేశానికి స్వాతంత్ర్యం వచ్చి వందేళ్లు పూర్తి చేసుకునే లోపు అభివృద్ధి చెందిన దేశంగా పురోగతి సాధించే దిశగా ప్రభుత్వాలు కార్యాచరణ రూపొందిస్తున్నాయి కానీ, ఇప్పటికీ ఎన్నో గ్రామాల్లో కనీస వసతులు కూడా లేవు. ప్రధానంగా చాలా తండాలకు రోడ్డు లేక బయటి ప్రపంచాలతో నేటికీ అనుసంధానం లేదు. వరంగల్? జిల్లా నర్సంపేట మండలానికి కేవలం రెండు కిలోమీటర్ల దూరంలో ఉన్న ఓ గిరిజన తండాకు రోడ్డు లేదు. ఇప్పటికీ ఊరికి అంబులెన్స్ కూడా రాలేని పరిస్థితి. దీంతో ఆ ప్రజలు విసిగిపోయి ధర్నాకు దిగారు. వంటా వార్పు చేస్తూ తమ గోడు వినిపించారు.వినతి పత్రాలకే పరిమితం : మా తండాకు రోడ్డు నిర్మించాలని, మా తండా శివారులో ఉన్న డంపింగ్ యార్డ్ ను అక్కడి నుండి వెంటనే తరలించాలంటూ వరంగల్ జిల్లా నర్సంపేట మండలం రాజపేట గ్రామపంచాయతీ పరిధిలోని చింతగట్టు తండా వాసులు నర్సంపేట పాకాల ప్రధాన రహదారిపై ధర్నా నిర్వహించారు. అంతే కాక వంటా వార్పునకు చేపట్టారు. దీంతో పోలీసులు వారిని అడ్డుకున్నారు. తండాకు రోడ్డు సౌకర్యం లేక 30 సంవత్సరాలు అవుతుందని, ఏ ప్రజా ప్రతినిధి వచ్చినా, ఏ అధికారి వచ్చినా తమ నుంచి వినతిపత్రం స్వీకరిస్తున్నారే తప్ప తండాకు రెండు కిలోమీటర్ల రోడ్డు వేసింది లేదని, అందుకోరి మీదుగానే కొన్ని వందల ఎకరాల పంట పొలాలకు వెళ్లాల్సి ఉంటుంది. పక్కనే ఉన్న ఖానాపురం కాలువ కట్టకు పోవాలన్నా ఇదే దారి. వర్షాలు పడ్డప్పుడు ఈ రోడ్డు గుండా వెళ్తే మోకాళ్ల లోతు దిగుబడుతుంది. అత్యవసర పరిస్థితుల్లో అంబులెన్స్ కూడా ఊరి లోపలికి వచ్చేందుకు సరైన దారి లేదు" – సౌందర్య, తండా వాసి

సాగుకూ కష్టమవుతోంది : వర్షాకాలం వచ్చిందంటే ఊరికి వెళ్లే ప్రధాన రహదారి బురదమయం అవుతుండడంతో ఎటు వెళ్లాలన్నా తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని తండా వాసులు ఆవేదన వ్యక్తం చేశారు. తండా శివారు దాదాపు కొన్ని వందల ఎకరాల పొలాలు ఉన్నాయని, రైతులు ఈ మార్గం గుండానే ప్రయాణించవలసి వస్తుందని తెలిపారు. వర్షాలు కురిస్తే దారి వెంట నడవలేక, పొలాలు సాగు చేసుకోవడానికి ట్రాక్టర్లు కూడా వెళ్లలేక అవస్థలు పడుతున్నామని ప్రజలు వాపోతున్నారు."నాయకులందరూ మా తండాకు ఎలక్షన్లప్పుడే వస్తున్నారు. మా ఊరికి రోడ్డు, మంచినీళ్లు, డంపింగ్? యార్డు గురించి ఏ నాయకుడు పట్టించుకోవడం లేదు. రోడ్డు సరిగా లేక ప్రమాదాలు జరుగుతున్నాయి. నర్సంపేట డంపింగ్ యార్డును మా ఊరికి సమీపంలో ఉంది. ఆ చెత్త నుంచి వచ్చే వాసనతో రోగాలు వస్తున్నాయి. దాన్ని ఇక్కడి నుంచి తరలించాలి" – భద్రు, తండా వాసి"నర్సంపేట డంపింగ్ యార్డు పక్కనే మా పొలం ఉంది. దాని నుంచి వచ్చే వాసనతో మా చేనుకు కూలీలు కూడా రావడం లేదు. చెత్తను తగలబెడుతుండటంతో ఆ మంటలు, పొగ కారణంగా పంట కూడా దెబ్బతింటాంది. మాకు జ్వరాలు వస్తున్నాయి. డంపింగ్? యార్డు చుట్టు పక్కల ఉన్న రైతులం కలిసి దరఖాస్తు కూడాపెద్ద సారుకు ఇచ్చినం. అయినా కూడా ఎవరూ పట్టించుకుంటలేరు" – వీరమ్మ, తండా వాసి

# ఈనెల30న హలోమాదిగ చలో హైదరాబాద్ కు తరలిరండి

**ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు బోడ ఎల్లయ్య**



**గూడూరు మార్చి 24 (నమస్తే భారత్ ) :**

ఈనెల30న హలోమాదిగ చలో హైదరాబాద్ నిరాహార దీక్షకు ప్రతి దళితుడు తరలిరావాలని ఎమ్మార్పీఎస్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు బోడ ఎల్లయ్య పిలుపునిచ్చారు.మహబూబాబాద్ జిల్లా గూడూరు మండల కేంద్రం లోని ఎస్సీ కాలనీలో ఎమ్మార్పీఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మహబూబాబాద్ జిల్లాఎమ్మార్పీఎస్ అధ్యక్షులు బోడ ఎల్లయ్య మాదిగ హాజరై మార్చి 30 న హైదరాబాద్ ఇందిరా పార్కు వద్ద జరుగు నిరాహారదీక్షకుతరలిరావాలని పిలుపునిస్తూ కరపత్రాన్ని విడుదల చేశారు. ఈసందర్భంగా ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు బోడ ఎల్లయ్య మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపన్న మాదిగ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దళితరత్న కేదాసి మోహన్ ఆదేశాల మేరకు ఎస్ సీ సంక్షేమ పథకాల సాధనకై మాదిగ దండోరా హైదరాబాద్ లోని ఇంద్ర పార్క్ కు తరలిరావాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం దళితులకు ఎన్నికలలో ఇచ్చినటువంటి హామీలను, సంక్షేమ పథకాలు అమలు చేసి మేనిఫెస్టోలో ఇచ్చినటువంటి వాటిని నెరవేర్చాలన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అభయ హస్తం రూ12లక్షల ఆర్థిక సాయం తక్షణమే అందించాలి. అర్హులైన ప్రతి దళిత కుటుంబానికి 3 ఎకరాల భూమికేటాయించాలి

జీవో నెంబర్ 58.59 ప్రకారం పట్టాలు ఇచ్చి అమ్ముకునే హక్కు కల్పించాలి .విద్య రిజర్వేషన్ కార్పొరేట్ విద్య సంస్థలో 25శాతం ఉచిత విద్యను కచ్చితంగా అమలు చేయాలి. ఎస్ సీ కార్పొరేషన్ నిధులు కార్పొరేషన్ శాఖకు 15 వేల కోట్ల రూపాయలు కేటాయించి సబ్సిడీ రుణాలు మంజూరు చేయాలి.కార్మికుల గుర్తింపు కార్డు కార్మికులకు 4వ తరగతి ఉద్యోగుల గుర్తించి 20వేల కనీస వేతనం ఇవ్వాలి. లీడ్ క్యాప్ పునరుద్ధాన. తోలు పరిశ్రమ కు 10.000 కోట్ల రూపాయలు కేటాయించాలి చైర్మన్ ని నియమించి తోలు పరిశ్రమకు ఏర్పాటు చేసి మాదిగ యువతకు ఉపాధి కల్పించాలి. ఇందిరమ్మ ఇల్లు ఇస్తున్న ఆర్థిక సాయం రూ 5 లక్షల తో పాటు ఎస్సీలుగా గుర్తించి ఇసుక స్టీల్ సిమెంట్ ఉచితంగా ఇవ్వాలి అని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలోమహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు బోడ ఎల్లయ్య మాదిగ పోలేపాక యాకయ్య జేరుపోతుల సాంబయ్య హెచ్ శ్రీనివాస్ జన్ను నరసయ్య బోడ సూరయ్య నమిలి సాంబయ్య చప్పట్ల రామ్ బోడ రవి వర్మ ఎల్లంకి వెంకన్న ఎల్లంకి మల్లయ్య బోడ సాయిరాం ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# మాయమైన జ్యోతిబాపూలే పాఠశాలను వెతకాలి:సేవాలాల్ సేన డిమాండ్

**నమస్తేభారత్:టేకులపల్లి,మార్చి 24**



భద్రాద్రి జిల్లా విద్యార్థుల హక్కులను ఖమ్మంలో ఎందుకు తాకట్టు పెట్టారు?-జిల్లా అధ్యక్షులు ధరావత్ సురేష్ నాయక్

టేకులపల్లి మండలంలోని నిరుపేద వెనుకబడిన తరగతుల విద్యార్థుల కోసం మంజూరైన మహాత్మాగాంధీ జ్యోతిబాపూలే(ఎంజెపిటిబిసి)గురుకుల పాఠశాల గత10 సంవత్సరాలుగా ఖమ్మం జిల్లాలో కొనసాగడంపై సేవాలాల్ సేన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది.మంగళవారం టేకులపల్లి మండల కేంద్రంలో మండల అధ్యక్షులు బానోత్ కిషన్ నాయక్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో జిల్లా అధ్యక్షులు ధరావత్ సురేష్ నాయక్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.10 ఏళ్ల అన్యాయం2016-17 విద్యాసంవత్సరంలో టేకులపల్లిలో ప్రారంభమైన ఈపాఠశాల,కేవలం కొన్ని నెలలకే సౌకర్యాల నెపంతో ఖమ్మంకు తరలించబడింది.2026 వచ్చినా,జిల్లాలు విడిపోయి ఏడేళ్లు గడిచినా ఇంకా పొరుగుజిల్లాలోనే ఈ పాఠశాలను కొనసాగించడం వెనుక ఉన్న మతలబు ఏమిటని ప్రశ్నించారు.విద్యార్థుల అవస్థలు 60 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఖమ్మంకు వెళ్లి చదువుకోవడం వల్ల స్థానిక గిరిజన,బీసీ విద్యార్థులు తీవ్ర మానసిక ఒత్తిడికి గురవుతున్నారు.పదవ తరగతి బోర్డు పరీక్షలు రాయడానికి కూడా విద్యార్థులు అంత దూరం నుండి ప్రయాణం చేస్తూ ఇక్కడికి రావాల్సి రావడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమని మండిపడ్డారు.అధికారుల జాప్యం టేకులపల్లిలో ప్రభుత్వ స్థలాలు,భవనాలు అందుబాటులో ఉన్నప్పటికీ పాఠశాలను తరలించకపోవడం వెనుక ఏ అదృశ్య శక్తులు ఉన్నాయని సురేష్ నాయక్ నిలదీశారు.టేకులపల్లి మ్యాప్‌లో ఉండాల్సిన పాఠశాల మాయమైందని,దాన్ని రెడ్ లైన్ వేసి వెతకాల్సిన దుస్థితి ఏర్పడిందని ఎద్దేవా చేశారు.జిల్లా కలెక్టర్ గారు ఈ విషయంపై ప్రత్యేక దృష్టి సారించి,వెంటనే విచారణ జరపాలి.వచ్చే విద్యా సంవత్సరం(2026-27) నుండి పాఠశాల కచ్చితంగా టేకులపల్లి మండలంలోనే నిర్వహించేలా చర్యలు తీసుకోవాలి.లేనిపక్షంలో,మండల ప్రజలు మరియు విద్యార్థి సంఘాలతో కలిసి జిల్లా కలెక్టరేట్ ముట్టడికి పిలుపునిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సేవాలాల్ సేన జిల్లా ప్రధాన కార్యదర్శి లౌడియా వెంకటేష్ నాయక్,ఉపాధ్యక్షులు బోడ రమేష్ నాయక్,అధికార ప్రతినిధి బానోతు నాగరాజు నాయక్,ప్రచార కార్యదర్శి జరూపల లాలు నాయక్,లక్ష్మీదేవి పల్లి మండల అధ్యక్షులు బోడ బాలు నాయక్,ధరావత్ కోక్యా నాయక్,ధరావత్ బాలు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# మరిపెడలోని శ్రీ భక్తాంజనేయ స్వామి ఆలయంలో శిలా ధ్వజస్తంభ ప్రతిష్ట కార్యక్రమం





**నమస్తే భారత్ :-మరిపెడ**

మహబూబాబాద్ జిల్లా మరిపెడలోని శ్రీ భక్తాంజనేయ స్వామి ఆలయంలో శిలా ధ్వజస్తంభ ప్రతిష్ట కార్యక్రమాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ప్రతిష్టా మహోత్సవాలలో భాగంగా ధ్వజస్తంభానికి ఫల--పుష్పాదివాస కార్యక్రమం మంగళవారం వేదోక్తంగా నిర్వహించారు.వేద పండితులు పాకాల రఘురాం శర్మ నేతృత్వంలోని పండితుల బృందం వేదమంత్రోచ్చరణల మధ్య ఈ కార్యక్రమాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఆలయ ప్రాంగణం అంతా మంత్రధ్వనులతో మార్మోగి, భక్తులలో ఆధ్యాత్మిక ఆనందాన్ని నింపింది.ఫల--పుష్పాదివాసం ప్రాముఖ్యతధ్వజస్తంభ ప్రతిష్టకు ముందు నిర్వహించే ఫల--పుష్పాదివాసం ఒక ముఖ్యమైన శుద్ధి--పవిత్రీకరణ ప్రక్రియగా భావించబడుతుంది. ఫలాలు, పుష్పాలు, పవిత్ర ద్రవ్యాలతో ధ్వజస్తంభాన్ని ఆవరించి, దైవ చైతన్యం ఆవాహనం చేసే కర్మగా దీనిని పండితులు వివరించారు. ఈ ప్రక్రియ ద్వారా ధ్వజస్తంభం పవిత్రతను పొందుతూ, ఆలయానికి శాశ్వత శక్తి ప్రసరణకు ప్రతీకగా నిలుస్తుందని తెలిపారు.

# వరంగల్ కలెక్టరేట్ వద్ద ఆశా వర్కర్ల ధర్నా

**మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి సంఘీభావం**





**నర్సంపేట ,మార్చి 24 (నమస్తే భారత్ ) :**

ఆశా వర్కర్లు తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గత 15 రోజుల నుండి సమ్మె చేస్తున్నా రాష్ట్ర ప్రభుత్వం నుండి ఎలాంటి స్పందన లేదని తెలంగాణ గ్రామీణ ఆశా వర్కర్ల సంఘం ( బి ఆర్ టి యు అనుబంధ ) బి.ఆర్ .టి.యు జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు, ఆశా వర్కర్ల సంఘం జిల్లా అధ్యక్షులు కాలువల లలిత విమర్శించారు. తెలంగాణ గ్రామీణ ఆశా వర్కర్ల సంఘం ( బి ఆర్ టి యు అనుబంధ ) ఆధ్వర్యంలో ఏకశిలా పార్కు నుండి భారీ ప్రదర్శన నిర్వహించి, వరంగల్ కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా చేపట్టారు. అనంతరం ఆశా వర్కర్ల ధర్నాకు మద్దతుగా నిలిచిన బి.ఆర్.ఎస్ రాష్ట్ర సీనియర్ నేత, నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో 18 వేల కనీస వేతనం ఇస్తామని, ఉద్యోగ భద్రత కల్పిస్తామని మాటలు చెప్పి అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు గడిచిన ఆ దిశగా ప్రభుత్వ చర్యలు లేవని, మొన్న ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్ లో ఆశా వర్కర్లకు ఒక్కరూపాయి కేటాయించకుండా 18 వేల రూపాయల వేతనం ఎలా చెల్లిస్తారని ప్రశ్నించారు. జిల్లాలో ఇద్దరు మహిళలు ఉన్న ఆశా ఆడబిడ్డలు రోడ్ల మీదకి వస్తున్నా వారికి పట్టింపు లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రెండు నెలలుగా వేతనాలు పెండింగ్ లో ఉంటే వారి కుటుంబాల జీవనం కొనసాగడం ఎలా అని ప్రశ్నించారు. ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు బి.ఆర్.ఎస్ పార్టీ అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆశాల యూనియన్ రాష్ట్ర కార్యదర్శి బండారి మంజుల, బి ఆర్ టి యు హనుమకొండ జిల్లా అధ్యక్షుడు నాయిని రవి, వరంగల్ బిఆర్ టి యు జిల్లా నాయకులు పాలడుగుల రమేష్, నాయకులు మహేశ్వరి, సంధ్య, లత, అనిత, సాలమ్మ, వసుమతి, మంజుల, సునీత, జ్యోతి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# టికెట్ క్యాన్సిల్ చేస్తే పూర్తి డబ్బులు వెనక్కి : ఏప్రిల్ 1 నుండి కొత్త రూల్స్




**న్యూఢిల్లీ:** రైలు ప్రయాణికులకు భారతీయ రైల్వే భారీ ఊరటనిచ్చింది. టికెట్ క్యాన్సిలేషన్, రిఫండ్ నిబంధనలలో కీలక మార్పులు చేస్తూ సంచలన నిర్ణయం తీసుకుంది. ప్రయాణం రద్దయి నప్పుడు టికెట్ రద్దు చేసుకుంటే వచ్చే రిఫండ్ మొత్తాన్ని పెంచుతూ కొత్త మార్గదర్శకాలను విడుదల చేసింది. ఏప్రిల్ 1 నుంచి ఏప్రిల్ 15 మధ్య దశలవారీగా అమలులోకి రానున్న ఈ నిబంధనలు, ప్రయాణికుల జేబుకు చిల్లు పడకుండా అండగా నిలవనున్నాయి.కొత్త నిబంధనల ప్రకారం, రైలు బయల్దేరడానికి 72 గంటల కంటే ముందే కన్ఫార్మ్ టికెట్‌ను రద్దు చేసుకుంటే, కేవలం నామమాత్రపు ఛార్జీలు మినహాయించి మిగిలిన పూర్తి మొత్తాన్ని రిఫండ్ చేస్తారు. గతంలో ఉన్న సంక్లిష్టమైన ఛార్జీల విధానానికి స్వస్తి పలుకుతూ, ముందస్తుగా ప్లాన్ మార్చుకునే వారికి ఇది పెద్ద ఊరటగా మారింది. 72 నుంచి 24 గంటల మధ్య: రైలు బయల్దేరడానికి 72 గంటల నుంచి ఒక రోజు ముందు వరకు టికెట్ రద్దు చేస్తే 'స్టాండర్డ్ పెనాల్టీ' కింద 25 శాతం కట్ చేసుకుని మిగిలిన 75 శాతం రిఫండ్ చేస్తారు. 24 నుంచి 8 గంటల మధ్య: ప్రయాణానికి 24 గంటల నుంచి 8 గంటల ముందు రద్దు చేసుకుంటే 'లేట్ క్యాన్సిలేషన్' కింద 50 శాతం మాత్రమే రిఫండ్ లభిస్తుంది. 8 గంటల లోపు: రైలు బయల్దేరడానికి 8 గంటల కంటే తక్కువ సమయం ఉంటే లేదా రైలు వెళ్ళిపోయిన తర్వాత రద్దు చేస్తే ఎలాంటి రిఫండ్ లభించదు. కేవలం రిఫండ్ మాత్రమే కాకుండా, బోర్డింగ్ పాయింట్ మార్చుకునే విషయంలోనూ రైల్వే శాఖ కనికరించింది. ఇప్పుడు ప్రయాణికులు రైలు బయల్దేరడానికి కేవలం 30 నిమిషాల ముందు వరకు కూడా తమ బోర్డింగ్ స్టేషన్‌ను మార్చుకోవచ్చు. ముఖ్యంగా హైదరాబాద్, బెంగళూరు, ఢిల్లీ వంటి పెద్ద నగరాల్లో ఒకటి కంటే ఎక్కువ స్టేషన్లు ఉన్నప్పుడు, ప్రయాణికులకు ఈ సౌకర్యం ఎంతో లాభదాయకం కానుంది. ప్రస్తుతం చార్ట్ తయారయ్యే లోపు మాత్రమే ఈ అవకాశం ఉండగా,

# పాత పగలు.. కొత్త పొత్తులు, తమిళనాట చిన్నమ్మ కొత్త వ్యూహం



**తమిళనాడు:** తమిళనాడు రాజకీయ యవనికపై మరో భారీ కుదుపు చోటుచేసుకుంది. అన్నాడీఎంకే మాజీ అధినేత్రి వీకే శశికళ, పీఎంకే వ్యవస్థాపకుడు ఎస్. రామదాస్ చేతులు కలపడం ఇప్పుడు రాష్ట్ర రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారింది. రాబోయే తమిళనాడు, పుదుచ్చేరి అసెంబ్లీ ఎన్నికలే లక్ష్యంగా ఈ ఇద్దరు సీనియర్ నాయకులు కొత్త రాజకీయ పొత్తును ప్రకటించారు. గత వారం తైలాపురం ఫామ్‌హౌస్‌లో జరిగిన రహస్య భేటీ అనంతరం ఈ 'డైనమిక్' కూటమి అధికారికంగా తెరపైకి వచ్చింది. శశికళ ఇటీవల స్థాపించిన 'ఆల్ ఇండియా పురట్చి తలైవర్ మక్కల్ మున్నేట్ర కళగం' రామదాస్ నేతృత్వంలోని పీఎంకే వర్గం కలిసి ఎన్నికల బరిలోకి దిగనున్నాయి. "తమిళనాడు ఆత్మగౌరవాన్ని కాపాడటం, ద్రోహం చిహ్నాలను తుడిచిపెట్టడమే మా లక్ష్యం" అని ఈ కూటమి సంయుక్త ప్రకటన విడుదల చేసింది. ముఖ్యంగా ఏఐఏడీఎంకే ప్రధాన కార్యదర్శి ఎడప్పాడి పళనిస్వామి మరియు తన మేనల్లుడు టీటీవీ దినకరన్‌లను లక్ష్యంగా చేసుకుని శశికళ ఈ వ్యూహాన్ని రచించినట్లు స్పష్టమవుతోంది. దక్షిణ తమిళనాడులో పట్టున్న 'థేవార్' సామాజిక వర్గానికి శశికళ ప్రాతినిధ్యం వహిస్తుండగా, ఉత్తరాన 'వన్నియార్' ఓట్లు రామదాస్ వెంటే ఉన్నాయి. అయితే, థేవార్ ఓట్లు ఇప్పుడు దినకరన్ , ఓ పన్నీర్‌సెల్వం (ఐవీఖ కూటమి) మరియు శశికళ మధ్య చీలిపోయే అవకాశం ఉంది. మరోవైపు, రామదాస్ తన కుమారుడు అన్బుమణి రామదాస్‌తో విభేదాల కారణంగా వన్నియార్ ఓట్లు కూడా రెండుగా చీలుతున్నాయి. ఈ పరిణామం ముఖ్యంగా బీజేపీ నేతృత్వంలోని తలనొప్పిగా మారింది.

# కశ్మీర్ వేర్పాటువాది అసియా అంద్రాబీకి జీవిత ఖైదు



**న్యూఢిల్లీ:** కశ్మీర్ వేర్పాటువాది, దుఖ్తరాన్-ఇ-మిల్లత్ చీఫ్ అసియా అంద్రాబీ చట్ట వ్యతిరేక కార్యకలాపాల నిరోధక చట్టం కింద ఢిల్లీ కోర్టు జీవిత ఖైదు విధించింది. శిక్షపై వాదనల అనంతరం అడిషనల్ సెషన్స్ జడ్జి చందర్ జిత్ సింగ్ మంగళవారంనాడు తీర్పు వెలువరించారు. ఈ కేసులో ఇద్దరు సహ నిందితులు సోఫీ ఫహీదా, నహిదా నస్రీన్‌లకు కోర్టు 30 సంవత్సరాల జైలు శిక్ష విధించింది.దేశానికి వ్యతిరేకంగా జనాలను రెచ్చగొడుతున్నారని, యుద్ధానికి ప్రేరేపిస్తున్నారనే ఆరోపణలపై కేంద్ర హోం శాఖ ఆదేశాలతో 2018 ఏప్రిల్‌లో జమ్మూకశ్మీర్‌లోని అనంతనాగ్‌లో అసియా అంద్రాబీని 'ఉపా' చట్టం కింద అరెస్టు చేశారు. ఆమెతో కలిసి పనిచేస్తున్న అనుచరులు సోఫీ ఫహీదా, నహిదా నస్రీన్‌పై 2021లో కేసు నమోదైంది. ఈ ముగ్గురుని జనవరి 14న కోర్టు ముందు హాజరుపరచగా, ఉపా చట్టంలోని వివిధ సెక్షన్లతో పాటు ఐపీసీలోని పలు సెక్షన్ల కింద వీరిని దోషులుగా కోర్టు గుర్తించింది.విచారణ సందర్భంగా అంద్రాబీకి కఠిన శిక్ష విధించాలని ఎన్ఐఏ వాదన వినిపించింది. ఆమె చర్యలు దేశంగా యుద్ధం ప్రకటించినట్టుగా ఉన్నాయని, జాతీయ భద్రతకు ముప్పు కలిగించే ఇలాంటి బెదిరింపు చర్యలపై కఠిన చర్యలు తీసుకోవడం ద్వారా గట్టి సందేశం ఇవ్వాలని కోరింది. ఈ నేపథ్యంలో కోర్టు తాజా తీర్పు ఇచ్చిది.

# ముస్లింలకు పోటీగా మాధవీలత పూజలు



**హైదరాబాద్ :** తెలంగాణ బీజేపీ మహిళా నాయకురాలు కొంపెల్ల మాధవీ లత మరోసారి వార్తల్లో నిలిచారు. హిందుత్వ భావజాలాన్ని ముందుకు తీసుకెళ్లడంలో, ముస్లిం నేతలపై సూటి విమర్శలు చేయడంలో ముందుండే మాధవీ లత.. ఈసారి ఢిల్లీలోని ఇందిరా గాంధీ ఎయిర్ పోర్టులో పూజలు చేశారు. ఎయిర్ పోర్టులో మహిళలు ప్రార్థనలు చేసుకునేందుకు వీలుగా ఏర్పాటు చేసిన రూమ్ లో కొందరు ముస్లిం మహిళలు నమాజ్ చేసుకుంటుండగా.. అక్కడికి వెళ్లి మాధవీలత పూజలు చేశారు.

"ఈ హడావిడి నడుమ ఒక ప్రశాంత క్షణం- భారత హృదయంలోని దైవానికి ప్రణామాలు. లోక కళ్యాణం (ప్రపంచ శ్రేయస్సు) సాధనలో, మొదట అంతరాత్మ సఖ్యతను సాధించాలి. ఢిల్లీ విమానాశ్రయం ప్రార్థనా మందిరంలో, నేను విశ్వమాత నుండి శక్తిని పొందుతూ, దుర్గా సూక్తంలోని దివ్య శ్లోకాలలో లీనమయ్యాను.మన గొప్ప దేశమైన భారత్, మన ప్రాచీన ఆరాధనా విలువలకు నిదర్శనంగా ఈ పుణ్యక్షేత్రాలను అంది స్తున్నప్పటికీ, వాటి శుద్ధి (పవిత్రత) బాధ్యత మనపైనే ఉంది. ఇవి సాధకుడికి, భక్తుడికి మరియు ప్రశాంత ఆత్మకు చెందిన ప్రదేశాలు. ఈ ప్రార్థనా మందిరాలలోని ప్రతి అంగుళాన్ని ఒక పుణ్యక్షేత్రంగా భావిద్దాం. అవి గాఢమైన నిశ్శబ్దానికి మరియు లోతైన ఆధ్యాత్మిక అనుబంధానికి నిలయాలుగా నిలవాలి" అంటూ మాధవీ లత ట్వీట్ చేశారు. దీనికి ఆ వీడియోను కూడా జత చేశారు.

మాధవీ లత వీడియో ఎక్స్ లో వైరల్ అవుతోంది. దీనిపై జనం రెండుగా విడిపోయారు. కొందరు ఆమె చర్యకు మద్దతు పలుకుతుండగా.... మరికొందరు మాత్రం మతసామరస్యాన్ని దెబ్బతీసే చర్యగా అభివర్ణిస్తూ విమర్శలు గుప్పిస్తున్నారు. ఇదే క్రమంలో కాంగ్రెస్ సోషల్ మీడియా, డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌ల జాతీయ కోఆర్డినేటర్ మహమ్మద్ వసీం.. ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా, మాజీ పౌర విమానయాన శాఖ మంత్రి జ్యోతిరాదిత్య సింధియాను ట్యాగ్ చేస్తూ, "ప్రార్థన గది కేవలం నిశ్శబ్ద ప్రార్థనలు మరియు ధ్యానం కోసం మాత్రమే కాబట్టి దయచేసి చర్య తీసుకోండి.

# భూములకు ఉద్యోగం స్కామ్‌లో లాలూకు హైకోర్టులో చుక్కెదురు



**న్యూఢిల్లీ:** భూములు తీసుకుని ఉద్యోగా లిచ్చారనే ఆరోపణల కేసులో కేంద్ర రైల్వేశాఖ మాజీ మంత్రి, ఆర్జేడీ చీఫ్ లాలూ ప్రసాద్ యాదవ్ చుక్కెదురైంది. ఈ కేసులో సీబీఐ నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌ను కొట్టివేయాలంటూ లాలూ ప్రసాద్ వేసిన పిటిషన్‌ను ఢిల్లీ హైకోర్టు మంగళవారంనాడు తోసిపుచ్చింది. పిటిషన్‌లో ఎలాంటి మెరిట్ లేదని విచారణ సందర్భంగా కోర్టు పేర్కొంది. దీంతో లాలూకు ఎలాంటి ఉపశమనం దక్కలేదు. యథాప్రకారం కేసులో విచారణ కొనసాగనుంది.లాలూ ప్రసాద్ యాదవ్ 2004-2009లో కేంద్ర రైల్వే మంత్రిగా ఉన్నప్పుడు ఉద్యోగాల కేటాయింపులో అవినీతి ఆరోపణలు వచ్చాయి. ఆ సమయంలో రైల్వే లోని వివిధ జోన్లలో అనేక మందిని గ్రూప్-డి పోస్టుల్లో నియమించారు. దీనికి బదులుగా వారి భూములను లాలూ ప్రసాద్ కుటుంబ సభ్యులతో పాటు ఒక ప్రైవేటు కంపెనీకి బదిలీ చేశారని సీబీఐ ఆరోపణగా ఉంది. 2022 మే 18న లాలూ, నమోదైంది.

# ఎస్సీ రిజర్వేషన్లు రద్దు: సుప్రీంకోర్టు సంచలన తీర్పు




**న్యూఢిల్లీ:** భారత సర్వోన్నత న్యాయస్థానం రిజర్వేషన్ల అంశంపై ఒక చారిత్రాత్మక, సంచలన తీర్పును వెలువరించింది. షెడ్యూల్డ్ కులాలకు చెందిన వ్యక్తులు క్రైస్తవ మతంలోకి మారినట్లయితే, వారు తమ ఎస్సీ రిజర్వేషన్ హక్కులను కోల్పోతారని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. రాజ్యాంగబద్ధంగా లభించే ఈ ప్రయోజనాలు కేవలం హిందూ, బౌద్ధ, సిక్కు మతాల్లోని దళితులకు మాత్రమే పరిమితమని పేర్కొంటూ, గతంలో ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఇచ్చిన తీర్పును అత్యున్నత న్యాయస్థానం సమర్థించింది. ఈ కేసు విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. "క్రైస్తవ మతంలో కుల వ్యవస్థకు తావులేదు" అని ధర్మాసనం స్పష్టం చేసింది. ఎస్సీ రిజర్వేషన్లు అనేవి హిందూ సమాజంలోని అంటరానితనం, కుల వివక్ష వంటి సామాజిక రుగ్మతల ఆధారంగా కల్పించబడ్డాయని, క్రైస్తవం వంటి మతాల్లో ఇవి ఉనికిలో లేనందున మత మార్పిడి తర్వాత ఆ హక్కులను క్లెయిమ్ చేయడం సాధ్యం కాదని న్యాయస్థానం తేల్చి చెప్పింది. ఆంధ్రప్రదేశ్‌లో ఒక నియామక ప్రక్రియకు సంబంధించి తలెత్తిన వివాదంపై ఏపీ హైకోర్టు గతంలో స్పందిస్తూ.. క్రైస్తవంలోకి మారిన వారు ఎస్సీ కోటా కింద ప్రయోజనాలు పొందలేరని తీర్పునిచ్చింది. ఈ నిర్ణయాన్ని సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లను విచారించిన సుప్రీంకోర్టు, హైకోర్టు అంచనా సరైనదేనని ధృవీకరించింది. రాజ్యాంగంలోని 1950 నాటి ప్రెసిడెన్షియల్ ఆర్డర్‌ను ఈ సందర్భంగా కోర్టు ఉటంకించింది.

# ప్రతీ ఇంటికీ రెండు ఫ్రీ గ్యాస్ సిలెండర్లుఇరాన్ వార్ వేళ సర్కార్ ఆఫర్



**న్యూఢిల్లీ:** ఇరాన్ వార్ ప్రభావంతో దేశవ్యాప్తంగా ఎల్పీజీ సిలెండర్లకు భారీ కొరత ఏర్పడింది. యుద్ధం నేపథ్యంలో ఎల్పీజీ సరఫరాలో ఎదురవుతున్న ఇబ్బందులు పెరిగి రేపు అస్సలు వంట చేసు కోవడానికి లేకుండా పోతాయన్న భయంతో ఎవరికి వారు సిలెండర్లు బ్లాక్ చేయడం ప్రారంభించారు. ఈ నేపథ్యంలో రంగంలోకి దిగిన కేంద్రం.. ఇప్పటికే పలు చర్యలు తీసు కుంటోంది. ఇదే క్రమంలో రాష్ట్రాలకు కూడా ఎల్పీజీ కొరత తీర్చేలా పలు ఆదేశాలు ఇస్తోంది. ఇదే క్రమంలో ఢిల్లీ సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది.ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖా గుప్తా ఇవాళ 2026-27 సంవత్సరానికి రాష్ట్ర బడ్జెట్ ను అసెంబ్లీలో ప్రవేశపెట్టారు లక్షా 3 వేల కోట్లతో ఆదాయ, వ్యయాలతో రూపొందించిన ఈ బడ్జెట్ లో పలు కీలక ప్రతిపాదనలు చేశా రు. భారీ మౌలిక సదుపాయాల ఏర్పాటుతో పాటు పర్యావరణ పరిరక్షణకు ఇందులో ప్రాధా న్యత ఇచ్చారు. దేశ రాజధాని ఇప్పటివరకు చూసిన అతిపెద్ద బడ్జెట్లలో ఒకటి ఇది. అయితే ఇందులో సీఎం రేఖా గుప్తా గత ఆప్ ప్రభుత్వ 'ఉచితాల సంస్కృతి'ని తీవ్రంగా విమర్శించారు. అదే సమయంలో ఇంటింటికీ రెండు ఉచిత ఎల్పీజీ సిలిండర్ల పథకం కోసం బడ్జెట్‌లో రూ.260 కోట్లు కేటాయించారు.ఈ పథకం అమలులో భాగంగా హోలీ, సిలెండర్లు ఇవ్వబోతున్నారు.

# ఇదేం విడ్డూరం ఎన్నికల కమిషన్ అఫీషియల్ నోట్ పై బీజేపీ స్టాంప్: వై అండ్ హౌ




**న్యూఢిల్లీ:** నాలుగు రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతం పుదుచ్చేరి అసెంబ్లీ ఎన్నికల తేదీలను కేంద్ర ఎన్నికల కమిషన్ ప్రకటించింది. ఏప్రిల్ 9వ తేదీన కేరళ, అదే నెల 23వ తేదీన తమిళనాడు అసెంబ్లీకి ఎన్నికలు జరుగనున్నాయి. ఒకేద శలో ఇవి ముగుస్తాయి. మే 4వ తేదీన ఓట్లను లెక్కిస్తారు. ఈ వివరాలను కేంద్ర ఎన్నికల కమి షన్ ప్రకటించింది. ఎన్నికలు ఎదుర్కొం టోన్న నాలుగు రాష్ట్రాల్లో పశ్చిమ బెంగాల్ కూడా ఉంది. ఈ రాష్ట్రంతో పాటు తమిళనాడు, కేరళ, అస్సాం, కేంద్ర పాలిత ప్రాంతం పుదుచ్చేరీ ఉన్నాయి.ఈ పరిణామాల మధ్య కేరళ బీజేపీ రాష్ట్రశాఖ స్టాంప్ ముద్రతో కూడిన ఎన్నికల కమిషన్ అధికారిక లేఖ వెలుగులోకి వచ్చింది. దీనిపై తీవ్ర వివాదం చెలరేగుతోంది. రాజకీయ పార్టీలకు పంపిన ఓ అఫిడవిట్ అది. ఎన్నికల సంఘం అధికారిక ముద్రకు బదులుగా బీజేపీ కేరళ యూనిట్ స్టాంప్ దీనిపై ఉండటం వివాదాస్పదమైంది. దీన్ని సీపీఎం ట్వీట్ చేసింది. రాజ్యాంగ సంస్థలను విమర్శించింది.

బుధవారం,
మార్చి 25, 2026
నమస్తే భారత్
తెలుగు దినపత్రిక
NAMASTHE BHARAT TELUGU DAILY



# విజయవాడలో టెర్రర్ కలకలం.. ముగ్గురు యువకులను ఉగ్రవాదంవైపు నెట్టిన హైదరాబాద్ యువతి



**విజయవాడ:** ఏపీలో ఉగ్రలింకులు కలకలం రేపాయి. ఉగ్రవాద కార్యకలాపాలతో సంబంధాలున్నాయనే అనుమానంతో విజయవాడలో ముగ్గురు యువకులను ఏపీ కౌంటర్ ఇంటెలిజెన్స్ పోలీసులు మంగళవారం అదుపులోకి తీసుకున్నారు. వించిపేటకు చెందిన ఇద్దరు 21 ఏళ్ల యువకులతో పాటు, భవానీపురానికి చెందిన 20 ఏళ్ల యువకుడిని అరెస్టు చేసి రహస్యంగా విచారిస్తున్నారు.
దేశవ్యాప్తంగా ఉగ్రమూలాలపై కేంద్ర నిఘా సంస్థల హెచ్చరికల నేపథ్యంలో రాష్ట్ర కౌంటర్ ఇంటెలిజెన్స్ అధికారులు నిరంతర నిఘా పెట్టారు. ఇందులో భాగంగా సోషల్‌మీడియా కార్యకలాపాలపైనా దృష్టిసారించారు. ఈ క్రమంలో ముగ్గురు యువకులు ఉగ్రవాద సంస్థలకు అనుకూలంగా పోస్టులు పెడుతున్నట్లు గుర్తించారు. దీంతో వెంటనే రంగంలోకి దిగిన ఇంటెలిజెన్స్ పోలీసులు.. వారి నివాసాల్లో సోదాలు నిర్వహించారు. అనంతరం వారిని అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి సెల్‌ఫోన్లు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలను స్వాధీనం చేసుకున్నారు.సోషల్‌మీడియా పోస్టులతో గుట్టురట్టు
కాగా, విదేశాల్లో ఉగ్రవాద చర్యలకు ఆకర్షితులై సోషల్‌మీడియాలో పోస్టులు పెట్టినట్లుగా ముగ్గురు యువకులు ప్రాథమిక విచారణలో అంగీకరించినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం వీరిని రహస్యప్రదేశంలో విచారిస్తున్నారు. వీరికి ఏ ఉగ్రవాద సంస్థలతో సంబంధాలు ఉన్నాయి? వీరిని ఉగ్రవాదం వైపు ఎవరు ప్రేరేపిస్తున్నారు? వీరికి సోషల్‌మీడియా లింకులు ఎలా వస్తున్నాయన్న కోణంలో దర్యాప్తు చేస్తున్నారు.హైదరాబాద్‌తో టెర్రర్ లింకులు!విజయవాడ టెర్రర్‌కు హైదరాబాద్‌తో సంబంధాలు ఉన్నట్లు తెలుస్తోంది. ఉగ్ర కార్యకలాపాలతో సంబంధాలు ఉన్నాయని అనుమానిస్తున్న ముగ్గురు యువకులకు హైదరాబాద్‌కు చెందిన మహిళతో సంబంధాలు ఉన్నట్లుగా సమాచారం. ఆ మహిళే కీలక సూత్రధారి అని పోలీసులు భావిస్తున్నారు. విజయవాడలో ముగ్గురు అనుమానితుల్ని అరెస్టు చేసిన వెంటనే..
ఆమె పరారవ్వడం ఇప్పుడు పలు అనుమానాలకు తావిస్తోంది.

## ఏపీ రాజధాని అమరావతిలో మరో ఫైర్ యాక్సిడెంట్..
# ప్రమాదమా కుట్ర కోణమా



**అమరావతి:** ఏపీ రాజధాని అమరావతిలో భారీ అగ్ని ప్రమాదం సంభవించింది. రాయపూడి సమీ పంలోని ముఖ్య కార్యదర్శుల బంగ్లాల వద్ద సో మవారం రాత్రి 11 గంటలకు ఈ ప్రమా దం జరిగింది. రాజధాని నిర్మాణ పనులు చేస్తున్న మేఘా ఇంజినీరింగ్ కంపెనీ నిల్వ చేసిన పైపులకు నిప్పంటుకోవడంతో ఒక్కసారిగా మంటలు ఎగిసిపడ్డాయి.ఇది గమనించిన స్థానికులు, కంపెనీ సిబ్బంది పోలీ సులకు సమా చారం అందించారు. దీంతో పోలీసులతో పాటు అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన ప్రమా దస్థలికి చేరుకుని మం టలను ఆర్పేందుకు య త్నించారు. దట్టమైన పొగలతో మంటలు కష్టతరమైంది.

# అమృత్ భారత్ రైలులో పురిటి నొప్పులు.. కట్ చేస్తే ఆసుపత్రికి వెళ్ళేలోపే..



**పార్వతీపురం మన్యం జిల్లా :** వేగంగా దూసుకెళు తున్న రైలు.. కళ్లముందు కదులుతున్న పచ్చని పొలాలు.. గమ్యం చేరా లన్న ఆత్రుత.. కానీ, ఆ ప్రయాణంలో విధి మరోలా తలచింది. పార్వతీపురం మన్యం జిల్లాలో అమృత భారత్ ఎక్స్‌ప్రెస్ సాక్షిగా ఒక అద్భుతం జరిగింది. నిండు గర్భిణి అని కూడా చూడకుండా పురిటి నొప్పులు చుట్టుముట్టగా, తోటి ప్రయాణికుల సహకారంతో ఆ తల్లి రైలులోనే ఒక పండంటి మగబిడ్డకు జన్మని చ్చింది. మృత్యువుతో పోరాడి గెలిచిన ఆ తల్లి, పసికందు కేకలు రైలు బోగీలో ఆనంద బాష్పాలను నింపాయి.జార్ఖండ్‌కు చెందిన సప్నా కు మారి తన భర్తతో కలిసి అమృత భారత్ రైలులో ప్రయాణిస్తోంది. ఆమె ప్రస్తుతం ఏడో నెల గర్భిణి. ప్రయాణం సాఫీగా సాగు తుందనుకున్న తరుణంలో, రైలు బొబ్బిలి – పార్వతీపురం స్టేషన్ల మధ్య ఉండగా ఆమెకు అకస్మాత్తుగా ప్రసవ వేదన మొదలైంది. ఆసుపత్రికి వెళ్లే సమయం కూడా లేని స్థితిలో, రైలు వేగంతో పాటే ఆమె గుండె కోత కూడా పెరిగింది. భార్య పడుతున్న అవస్థను చూసి భర్త ఆందోళన చెందగా, రైలులోని తోటి ప్రయాణికులు ఆమెకు అండగా నిలిచారు. అమృత భారత్‌లో పండంటి బాబుతీవ్రమైన నొప్పుల నడుమ సప్నా కుమారి రైలులోనే మగపిల్లాడికి జన్మనిచ్చింది. ఏడో నెలలోనే ప్రసవం జరగడంతో కాస్త ఆందోళన నెలకొ న్నప్పటికీ, పండంటి బాబు పుట్టడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. సమాచారం అందుకున్న రైల్వే అధికారులు తక్షణమే స్పం దించారు. పార్వతీపురం చేరుకోగానే రైల్వే సిబ్బంది 108 అంబులెన్స్‌కు సమాచారం అందించి సిద్ధంగా ఉంచారు.తల్లీబిడ్డ క్షేమ ంరైలు పార్వతీపురం స్టేషన్‌కు చేరుకోగానే అత్య వసర చికిత్స నిమిత్తం తల్లిని, బిడ్డను జిల్లా ఆసు పత్రికి తరలించారు. ప్రస్తుతం జిల్లా ఆసుపత్రి వైద్యులు వారికి మెరుగైన చికిత్స అందిస్తున్నారు.

# చిరుత రోదన: వేటగాళ్ల ఉచ్చుకు పసి ప్రాణం బలి..



**అనంతపురం :** అనంతపురం జిల్లాలోని మండుతున్న ఎండలు ఒకవైపు.. కనికరం లేని వేటగాళ్ల ఉచ్చులు మరోవైపు.. వెరసి ఒక పసి చిరుత ప్రాణం గాలిలో కలిసిపోయింది. దాహంతో అలమటించి గుక్కెడు నీళ్ల కోసం కొండ దిగి వచ్చిన ఆ నోరులేని జీవులను మృత్యుపాశంలా వేటగాళ్ల ఉచ్చులు చుట్టుముట్టాయి. తన కళ్లముందే ఒక బిడ్డ విగతజీవిగా మారగా, ప్రాణాపాయంలో ఉన్న మరో బిడ్డను నోటకరుచుకుని ఆ తల్లి చిరుత అడవిలోకి అదృశ్యమైన తీరు స్థానికులను కలచివేసింది.కళ్యాణదుర్గం మండలం చాపిరి గ్రామ శివారులోని చాపిరి గుట్ట ప్రాంతం వేటగాళ్లకు అడ్డాగా మారింది. కుందేళ్లను వేటాడేందుకు వారు అమర్చిన 'ఉరులు' అనూహ్యంగా రెండు చిరుత పిల్లలకు ఉరితాళ్లుగా మారాయి. మంగళవారం ఉదయం నీటి కోసం వెతుకుతూ వచ్చిన ఈ రెండు చిరుత పిల్లలు వేటగాళ్ల ఉచ్చులో చిక్కుకున్నాయి. తప్పించుకోవడానికి అవి చేసిన పోరాటం ఫలించలేదు. ఉచ్చు బిగుసుకుపోవడంతో ఒక చిరుత పిల్ల అక్కడికక్కడే ప్రాణాలు విడిచింది.
తల్లి ప్రేమ.. అడవి తల్లి రోదనతన బిడ్డలు ఆపదలో ఉన్నాయని గుర్తించిన తల్లి చిరుత అక్కడికి చేరుకుంది. ఉచ్చులో చిక్కుకుని విలవిలలాడుతున్న ఒక బిడ్డను చాకచక్యంగా విడిపించి, నోటితో కరుచుకుని సురక్షిత ప్రాంతానికి తీసుకెళ్లిపోయింది. అయితే, అప్పటికే చనిపోయిన మరో బిడ్డను చూసి ఆ తల్లి చిరుత పెట్టిన ఆర్తనాదాలు గుట్ట ప్రాంతంలో ప్రతిధ్వనించాయి. వేసవి తీవ్రత వల్ల నీటి వనరులు ఎండిపోవడం, దప్పిక తీర్చుకోవడానికి జనావాసాల వైపు రావడం ఈ మూగజీవుల పాలిట శాపంగా మారింది.రంగంలోకి అటవీ శాఖ.. పరారీలో వేటగాళ్లుసమాచారం అందుకున్న ఫారెస్ట్ అధికారులు తక్షణమే సంఘటనా స్థలానికి చేరుకున్నారు. మృతి చెందిన చిరుత పిల్లకు పంచనామా నిర్వహించి, పోస్ట్‌మార్టం అనంతరం ఖననం చేశారు. వన్యప్రాణుల మృతికి కారణమైన వేటగాళ్లపై కేసు నమోదు చేసినట్లు అధికారులు వెల్లడించారు. ప్రస్తుతం వేటగాళ్లు పరారీలో ఉన్నారని, వారి కోసం గాలింపు చర్యలు ముమ్మరం చేశామని ఫారెస్ట్ అధికారులు తెలిపారు.
అడవి జీవుల ప్రాణాలతో ఆడుకునే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రకృతి ప్రేమికులు డిమాండ్ చేస్తున్నారు.

# మరో మూడు రోజులు భారీ వర్షాలు ఈ జిల్లాలకు తాజా హెచ్చరిక



**అమరావతి:** తెలుగు రాష్ట్రాల్లో భిన్నమైన వాతావరణ పరిస్థితులు నెలకున్నాయి. మండుతున్న ఎండల వేళ అకాల వర్షాలు కురుస్తున్నాయి. ఉపరితల ఆవర్తనం, ద్రోణి ప్రభావంతో ఇటు ఏపీలో.. అటు తెలంగాణలో వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ పేర్కొంది. ఉరుములు మెరుపుల తోపాటు ఈదురు గాలులతో వర్షాలు కురుస్తాయని వెల్లడించింది. పలు జిల్లాలకు రానున్న మూడు రోజుల వాతావరణ పరిస్థితుల పైన అలర్ట్స్ జారీ చేసింది.ఏపీతో పాటు దాని పరిసర ప్రాంతాల్లో ఉపరితల ఆవర్తనం కొనసాగుతోంది. దీనితో పాటుగా ద్రోణి విస్తరించి ఉందని వాతావరణశాఖ తెలిపింది. ఈ ప్రభావంతో ఏపీ, తెలంగాణలో మరో మూడు రోజులు వర్షాలు పడే అవకాశం ఉందని వెల్లడించింది. ఈ రోజు ఏపీలో మన్యం, అల్లూరి, పోల వరం, విశాఖ,అనకాపల్లి, కాకినాడ,కోనసీమ,తూర్పుగోదావరి,పశ్చిమ గోదావరి,ఏలూరు,కృష్ణా, ఎన్టీఆర్,గుంటూరు,శ్రీసత్యసాయి,కడప,అన్నమ య్య జిల్లాల్లో అక్కడక్కడ పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది. మిగతా జిల్లాల్లో కొన్నిచోట్ల పిడుగుల తో కూడిన తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. అటు తెలంగాణలోనూ కొన్ని ప్రాంతాల్లో వర్షాలు కురిశాయి. ఈ రోజు పలు ప్రాంతాల్లో వర్షాలు పడే అవకాశం ఉంది. ఇవాళ, రేపు ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు పడే ఛాన్స్ ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం పేర్కొంది.మూడు రోజుల పాటు వర్షాల పై అలర్ట్స్ఈ రోజు రాష్ట్రంలో తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు అక్కడక్కడ కురిసే అవకాశం ఉంది. ఆదిలాబాద్, కొమురంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, పెద్దపల్లి, వరంగల్, హనుమకొండ, సిద్దిపేట, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాలలో ఉరుములు, మెరుపులు మరియు ఈదురు గాలులు (గాలి వేగం గంటకు 30–40 కి.మీ)తో కూడిన వర్షాలు అక్కడక్కడ కురిసే అవకాశం ఉంది.ఈ జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ అయ్యాయి. అదే విధంగా ఈ నెల 25న ఆదిలాబాద్, కొమరంభీమ్ ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, గదిత్యాల, పెద్దపల్లి, వరంగల్, హన్మకొండ, మెదక్,వెల్లడించింది.

# వైసీపీని వీడని నంబర్-11..



**ఢిల్లీ, మార్చి 24 :** ఢిల్లీలోని పార్లమెంటు భవనంలో గదుల కేటాయింపు వ్యవహారం ఇప్పుడు రాజకీయ వర్గాల్లో ఆసక్తికర చర్చకు దారితీసింది. ముఖ్యంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ 11 అనే సంఖ్యకు మధ్య ఉన్న విచిత్రమైన సంబంధం ఈ ఘటనతో మరోసారి హాట్ టాపిక్‌గా మారింది.కొత్త పార్లమెంటు భవనం లో ఆయా పార్టీల బలాబలాలను చూసి స్పీకర్ కార్యాలయం గదులను కేటాయిస్తుంది. అయితే వైసీపీ ఎంపీలకు కేటాయించిన గది నంబర్ వారిని తీవ్ర కలవరానికి గురిచేసింది. స్పీకర్ కార్యాలయం మొదట వైసీపీకి మొదటి అంతస్తులో 11వ నంబర్ గదిని కేటాయించింది. ఈ నంబర్ చూడగానే వైసీపీ ఎంపీలు ఒక్కసారిగా షాక్‌కు గురయ్యారు. ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీ కేవలం 11 స్థానాలకే పరిమితమైంది. సోషల్ మీడి యాలో నెటిజన్లు వైసీపీని 11 అంటూ ఎద్దేవా చేస్తున్నట్లు తెలుస్తోంది. ఇప్పుడు పార్లమెంటులో కూడా అదే నంబర్ రావడం ఫ్యాన్ పార్టీ నేతలను విస్మయానికి గురిచేసి ంది.స్పీకర్‌తో భేటీ.. స్పీకర్ ఆశ్చర్యం..తమకు ఇచ్చిన గది నంబర్ మార్చాలని కోరుతూ వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పార్టీ ఎంపీలు హుటాహుటిన స్పీకర్‌ను కలిశారు. 11వ నంబర్ గదిని ఎందుకు వద్దంటున్నారని స్పీకర్ ప్రశ్నించగా.. ఆ నంబర్ తమకు కలిసి రావడం లేదని, ఏపీలో తమ పార్టీ గెలిచిన సీట్ల సంఖ్య కూడా అదే కావడంతో
అందరూ హేళన చేస్తున్నారని ఫ్యాన్ పార్టీ నేతలు వివరించారు.

# పారిశ్రామిక రంగంలో మిట్టల్ స్టీల్ ప్లాంట్‌ది చారిత్రాత్మక ఘట్టం:రామ్మోహన్



**అనకాపల్లి, మార్చి 24 :** అనకాపల్లిలో మిట్టల్ స్టీల్ ప్లాంట్ ఏర్పాటు ఏపీ పారిశ్రామిక రం గంలో చారిత్రాత్మక ఘట్టమని కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు వ్యాఖ్యా నించారు. అనకాపల్లిలో మిట్టల్ స్టీల్ ప్లాంట్ ఏర్పాటుపై హర్షం వ్యక్తం చేశారు. ఉత్తరాంధ్ర తలరాతను మార్చనున్న మెగా స్టీల్ ప్లాంట్ ప్రాజెక్ట్ ఇదని పేర్కొన్నారు. దేశంలోనే అతిపెద్ద ఇంటిగ్రేటెడ్ గ్రీన్‌ఫీల్డ్ స్టీల్ ప్లాంట్‌గా ఏపీ ప్రాజెక్ట్ రికార్డు సృష్టించనుందని తెలిపారు. ఈ మేరకు ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. లక్షలాదిమందికి పైగా నిరుద్యోగులకు ప్రత్య క్షంగా, పరోక్షంగా ఉద్యోగ అవకాశాలు కల్పి ంచనుందని రామ్మోహన్ నాయుడు వ్యాఖ్యా నించారు. ఏటా 17 మిలియన్ మెట్రిక్ టన్నుల ఉక్కు ఉత్పత్తి లక్ష్యంతో వివరించారు.

# నంద్యాలలో ఫుడ్ పాయిజన్.. 60 మందికి అస్వస్థత



**నంద్యాల, మార్చి24:** నంద్యాలలోని వైఎస్ఆర్ నగర్ బుడగ జంగాల కాలనీలో ఫుడ్ పాయిజన్ కలకలం రేగింది. వివాహంలో మిగిలిన ఆహారాన్ని బుడగ జంగాల కాలనీ వాసులకు పెళ్లి తరఫు వారు పంచి పెట్టారు. ఈ ఆహారాన్ని తిన్న కాలనీలోని 60 మంది అస్వస్థతకు గురయ్యారు. దీంతో వారిని చికిత్స నిమిత్తం నంద్యాలలోని ఆసుపత్రికి తరలిం చారు. వారిలో 10 మంది చిన్నారులు ఉన్నారు. బాధి తుల్లో ఒక మహిళ పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు వెల్లడించారు. ఈ ఘటనపై సమాచారం అందిన వెంటనే మున్సిపల్ కమిషనర్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఉన్నతాధికారులు ఆసుపత్రికి చేరుకుని, పరిస్థితిని సమీక్షించారు.ఈ ఘటనపై బాధిత కుటుంబ సభ్యుల నుంచి వివరాలు సేకరించారు. ఇది ఫుడ్ పాయిజనా లేకుంటే.. తాగు నీటిలో ఏమైనా తేడా ఉందా అనే కోణంలో పరీక్షలు నిర్వహిస్తున్నామని వివరించారు.

# ఇంటర్ ఫలితాల డేట్ వచ్చేసింది ఏపీ, తెలంగాణలో ఇలా



**అమరావతి:** ఇంటర్ విద్యార్థులకు బిగ్ అలర్ట్. రెండు తెలుగు రాష్ట్రాల్లో ఇంటర్ ఫలితాలకు ముహూ ర్తం ఖరారు అయింది. ఈ సారి త్వరగా ఫలి తాలు త్వరగా విడుదల చేయాలని రెండు రాష్ట్రాల్లో ఇంటర్ బోర్డు అధికారులు నిర్ణయి ంచారు. వాల్యుయేషన్ విషయంలో ఎలాంటి పొరపాట్లు లేకుండా జాగ్రత్తలు తీసుకు ంటు న్నారు. ఫలితాలు ఆలస్యం కారణంగా.. ఇతర పోటీ పరీక్షల విషయంలో వస్తున్న ఇబ్బందుల కారణంగా ఈ సారి ముందుగానే విడుదలకు నిర్ణయించారు. ఈ మేరకు రెండు రాష్ట్రాల ఇంటర్ అధికారులు తేదీలు ఖరారు చేసారు. తెలుగు రాష్ట్రాల్లో ఇంటర్ పరీక్షల ఫలితాల విడుదలకు ముహూర్తం ఫిక్స్ అయింది. తెలంగాణ ఇంటర్ ఫస్ట్, సెకండ్ ఇయర్ పబ్లిక్ పరీక్షలు ముగియటంతో..మార్చి 25 నాటికి మూల్యాంకనం ప్రక్రియ కూడా పూర్తి చేసి ఏప్రిల్ 6వ తేదీ నాటికే ఫలితాలు విడుదల చేయనున్నారు. ఏప్రిల్ 24 నుంచి వేసవి సెలవులు మొదలవుతాయి. జూన్ 1 నుంచి తిరిగి జూనియర్ కాలేజీలు పునః ప్రారంభం కానున్నాయి. ఈలోగా అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్షలను కూడా ముగించి మే 31 నాటికి ఫలితాలు ప్రకటించాలని ఇంటర్ బోర్డు అధికారులు భావిస్తున్నారు. ఇదే సమయం లో ఎక్కడా పొరపాట్లకు తావులేకుండా అత్యంత పారదర్శకంగా ఫలితాలను విడుదల చేసేం దుకు అధికార యంత్రాంగం పక్కా ప్రణా ళికతో ముందుకు వెళ్తున్నారు. ఏప్రిల్ 3వ తేదీ నాటికి వాల్యుయేషన్ ప్రక్రియను పూర్తి చేయాలని బోర్డు లక్ష్యంగా పెట్టుకుంది. ఆ తర్వాతి మూడు రోజుల్లో సాంకేతిక ప్రక్రియ, కోడింగ్, డీకోడింగ్ పనులను పూర్తి చేసి.. ఏప్రిల్ 6, 8 లేదా 9 తేదీల్లో ఫలి తాలను విడుదల చేసే అవకాశం ఉంది.ఈ సారి త్వరగానే ఫలితాల వెల్లడికి నిర్ణయ ంము ఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అందుబాటును బట్టి ఈ తేదీల్లో ఒక రోజును ఖరారు చేయ నున్నారు. మొత్తానికి ఏప్రిల్ 10 లోపు విద్యార్థుల చేతికి మార్కుల జాబితా అం దను ంది. అదే విధంగా ఏపీలో నూ ఏప్రిల్ రెండో వారంలోగా చేస్తున్నారు.

# హైదరాబాద్ టు బ్యాంకాక్.. తక్కువ ధరకే ఫారిన్ టూర్.. బీచ్ లో చిల్ అవుతూ..



**హైదరాబాద్ :** భారత్ అంటేనే భిన్నత్వంలో ఏకత్వం.. అనేక సంప్రదాయాలు, సంస్కృతులకు నిలయం. మనదేశానికి ఎంతో గణనీయమైన చరిత్ర ఉంది. భారత్ లో ఎన్నో చారిత్రక ప్రదేశాలు, కట్టడాలు ఉన్నాయి. అలాగే ప్రకృతి రమణీయమైన ప్రదేశాలు, జలపాతాలు, సముద్ర తీర ప్రాంతాలు, దీవులు ఇలా అనేక పర్యటక ప్రదేశాలు టూరిస్టులను ఆకట్టుకుంటున్నాయి. అయితే భారత్ లో పర్యాటక ప్రాంతాలను చూసి బోర్ కొట్టిందా..? సమ్మర్ లో అలా ఫారెన్ టూర్ వెళ్లాలని అనుకుంటున్నారా..? అయితే వారికి థాయిలాండ్ బెస్ట్ ఆప్షన్ అని చెప్పొచ్చు. థాయిలాండ్ రాజధాని బ్యాంకాక్ ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా పర్యటకులను విశేషంగా ఆకర్షిస్తోంది.వేసవిలో బెస్ట్ టూరిస్ట్ ప్రాంతాలకు పర్యటకులు క్యూ కడుతుంటారు. ప్రపంచవ్యాప్తంగా ఎన్నో పర్యటక ప్రాంతాలు ఉన్నాయి. వాటిలో భారత్ కు దగ్గరగా ఉన్న పర్యాటక ప్రాంతాల్లో థాయిలాండ్ ఒకటి. అయితే మనదేశంలోని పర్యటకుల కోసం ×=ఙుజ ఓ అద్భుతమైన టూర్ ప్యాకేజీని తీసుకొచ్చింది. తక్కువ ధరకే బ్యాంకాక్ అందాలను చుట్టేసి రావచ్చు. ఈ టూర్ ప్రస్తుతం ఏప్రిల్ 24 నుంచి అందుబాటులో ఉంటుంది. ఈ టూర్ వివరాలు చూస్తే..మొత్తం ఐదు రోజుల థాయిలాండ్ టూర్ లో భాగంగా తొలిరోజు ఉదయం 5 గంటల 40 నిమిషాలకు హైదరాబాద్ నుంచి విమానం బయల్దేరుతుంది. అలా బ్యాంకాక్ విమానాశ్రయానికి ఉదయం 10 గంటల 55 నిమిషాలకు చేరుతుంది. ఇక అక్కడి నుంచి పటాయాకు పర్యటకులు చేరుకుంటారు. హోటల్ లో చెకిన్ అయిన తర్వాత సాయంత్రం అల్కాజర్ క్యాబరే షో లో పాల్గొంటారు. రాత్రికి అక్కడే స్టే ఉంటుంది.ఇక రెండోరోజు ఉదయం కోరల్ రీఫ్స్ అని పిలువబడే కోరల్ ఐలాండ్ కు బయల్దేరుతారు. ఇక్కడ సందర్శించిన అనంతరం నూచ్ ట్రాఫికల్ గార్డెన్ కు చేరుకుంటారు. రాత్రికి పటాయలోనే స్టే చేస్తారు. అలాగే మూడోరోజు జెమ్స్ గ్యాలరీ, గోల్డెన్ బుద్ధ, మార్బుల్ టెంపుల్ ను సందర్శన ఉంటుంది. అలా రాత్రికి బ్యాంకాక్ లోనే బస ఉంటుంది.నాలుగోరోజు సఫారీ వరల్డ్, మెరైన్ పార్క్ సందర్శన ఉంటుంది. ఆ తర్వాత చావ్ ప్రాయా నదిపై ఓ షిప్ లో డిన్నర్ ఉంటుంది. ఆ రాత్రి బ్యాంకాక్ లో స్టే చేస్తారు. ఇక చివరగా ఐదో రోజు తిరిగి హైదరాబాద్ చేరుకోవడంతో థాయిలాండ్ టూర్ ముగుస్తుంది. ఇక టికెట్ ధరలు రూ. 44 వేల నుంచి ప్రారంభం అవుతున్నాయి. ఈ టూర్ కు సంబంధించిన మరిన్ని వివరాల కోసం అధికారిక వెబ్ సైట్ ను సంప్రదించవచ్చు

## పాలమూరు- రంగారెడ్డి ప్రాజెక్టును పడావుపెట్టిన ఘనత కాంగ్రెస్‌దే : నిరంజన్ రెడ్డి



**వనపర్తి :** శ్రీశైలం నీటిని ప్రతి చుక్కను సద్వినియోగం చేసుకోవాలి. కల్వకుర్తి పరిధిలో పంటలకు మరో నలభై ఐదు రోజులు నీళ్లు ఇవ్వాల్సి ఉంటుంది. అన్ని ప్రాంతాలకు సమానంగా నీళ్లు ఇవ్వాలి అని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. మంగళవారం కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ పరిధిలోని గుడిపల్లి రిజర్వాయ ర్‌ను రైతులతో కలిసి సందర్శించచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఉమ్మడి పాలమూరు జిల్లాలో మిగిలిన 35లక్షల ఎకరాలకు సాగు నీళ్లు అందించి రైతులను రాజులను చేయాలన్న సంకల్పంతో నాడు కేసీఆర్ నీటి లభ్యత ఉన్న శ్రీశై లం ప్రాజెక్టు దగ్గర పాలమూరు- రంగారెడ్డి ప్రాజెక్టు నిర్మాణం చేపట్టారన్నారు. 90శాతం పూర్తి అయిన పాలమూరు- రంగారెడ్డి ప్రాజెక్టును తట్టెడు మట్టి తీయకుండా పడావు పెట్టిన ఘనత కాంగ్రెస్ పార్టీది అని విమర్శించారు. 27వేల ఎకరాల భూసేకరణ జరిపి రూ. 32వేలకోట్ల ఖర్చు చేసి 27వేల కోట్ల రూపాయల బిల్లులు చెల్లించి నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. కేవలం రూ. 1000కోట్లు ఖర్చు చేసి 10శాతం పనులు పూర్తి చేయకుండా కాంగ్రెస్ నిర్లక్ష్యం చేస్తుందని మండిపడ్డారు. పాలమూరు బిడ్డగా సదరు ప్రాజెక్టును పడావు పట్టడమే కాకుండా రేవంత్ దుష్ప్రచారం చేస్తున్నారని దుయ్యబట్టారు. నీటి లభ్యత లేని జూరాల దగ్గర పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు నిర్మాణం చేయాలని చెప్పడం రైతులను మోసం చేయడం కోసమేనని నిరంజన్ రెడ్డి మండిపడ్డారు.

## నో స్టాక్ బోర్డు.. పెట్రోల్ బంకుల ముందు క్యూలైన్ చూశారా



**హైదరాబాద్ :** ప్రపంచవ్యాప్తంగా ఉన్న దాదాపు అన్ని దేశాలకు చమురు సగానికిపైగా గల్ఫ్ దేశాల నుంచే జరుగుతుందని ప్రత్యేకించి చెప్పన వసరం లేదు. అయితే పశ్చిమాసియా ఉద్రిక్త తల నేపథ్యంలో గల్ఫ్ దేశాల నుంచి వచ్చే చమురు నిలిచిపోవడంతో.. భారత్‌తోపాటు చాలా దేశాల్లో పెట్రోల్, డీజిల్, గ్యాస్ కొరత ఏర్పడింది. దిగుమతి తగ్గడంతో పెట్రోల్, డీజిల్‌కు డిమాండ్ పెరిగింది. ఈ నేపథ్యంలో చాలా ప్రాంతాల్లో పెట్రోల్ బంకుల్లో నో స్టాక్ బోర్డులు పెడుతున్నారు.తాజా పరిస్థితుల నేపథ్యంలో పలు పెట్రోల్ బంక్‌లలో నో స్టాక్ బోర్డులు దర్శనమి స్తు న్నాయి. తెలంగా ణవ్యాప్తంగా పెట్రోల్ బంక్‌ల ముందు ఆటోలు క్యూ కట్టాయి. పెట్రోల్, డీజిల్ కొరత దృష్ట్యా పెట్రోల్ బంక్‌లకు వాహనదారులు బారులు తీరారు. అంబర్ పేట్, నాగోల్, ఉప్పల్, బోడుప్పల్ ప్రాంతాల్లో పెట్రోల్ బంక్‌ల దగ్గర ఆటోలు భారీగా క్యూ కట్టిన విజువల్స్ ఇప్పుడు సోషల్ కొడుతున్నాయి.

## జీవన్ రెడ్డి కాంగ్రెస్ ను వీడే వేళ బిగ్ ట్విస్ట్, ఇక తప్పదా



**హైదరాబాద్ :** జీవన్ రెడ్డి ఎపిసోడ్ లో మరో బిగ్ ట్విస్ట్. నాలుగు దశాబ్దాలుగా కాంగ్రెస్ లో కీలకంగా పని చేసిన జీనవ్ రెడ్డి పార్టీని వీడాలని నిర్ణయించారు. ఇప్పటికే బీఆర్ఎస్ తో పాటుగా బీజేపీ నుంచి ఇప్పటికే జీవన్ రెడ్డి ఆఫర్లు వచ్చాయి. అటు జీవన్ రెడ్డి తన మద్దతు దారులతో వరస సమావేశాలు కంటిన్యూ చేస్తున్నారు. ఈ సమయంలోనే టీపీసీసీ చీఫ్ నేరుగా జీవన్ రెడ్డితో మంతనాలు చేసారు. పార్టీ వీడవద్దని సూచించారు. భవిష్యత్ పైన హామీ ఇచ్చారు. కాగా, జీవన్ రెడ్డి మాత్రం తన వైఖరి ఏంటో తేల్చి చెప్పారు.జీవన్ రెడ్డి కాంగ్రెస్ ను వీడే వేళ కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. తాను కాంగ్రెస్ ను వీడుతున్నట్లు ఇప్పటికే జీవన్ రెడ్డి స్పష్టం చేసారు. కాగా, కాంగ్రెస్ నేతలు వరుసగా జీవన్ రెడ్డి తో మంతనాలు చేస్తున్నారు. అటు బీఆర్ఎస్, బీజేపీ నుంచి ఆహ్వానం అందుకున్న జీవన్ రెడ్డి బీఆర్ఎస్ లో చేరాలని డిసైడ్ అయ్యారు. అందుకు ముహూర్తం ఖరారు చేసారు. కాగా, తాను కాంగ్రెస్ పార్టీని వీడడం ఖాయమని తెలంగాణ పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ఎదుట మాజీ మంత్రి టి. జీవన్ రెడ్డి కుండ బద్ధలు కొట్టినట్లు సమాచారం. జగిత్యాలలోని జీవన్ రెడ్డి నివాసంలో ఆయనతో పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, విప్ ఆది శ్రీనివాస్‌తో పాటు ఏఐసీసీ కార్యదర్శి సచిన్ సావంత్ సమావేశమయ్యారు. జీవన్ రెడ్డితో వారు జరిపిన మంతనాలు విఫలమ య్యాయి. పార్టీ అధిష్ఠానం బుజ్జగింపులను జీవన్ రెడ్డి తోసిపుచ్చినట్లు తెలుస్తోంది.రేపు కాంగ్రెస్ కు జీవన్ రెడ్డి రాజీనామాపార్టీకి రాజీనామా చేసే నిర్ణయానికి తాను పూర్తిగా కట్టుబడి ఉన్నట్లు ఈ సందర్భంగా వారికి జీవన్ రెడ్డి స్పష్టం చేసినట్లు సమాచారం. అలాగే బుధవారం జగిత్యాలలో భారీ బహిరంగ సభ నిర్వహించేందుకు జీవన్ రెడ్డి సన్నాహాలు చేస్తున్నారు. దాదాపు 5 వేల మంది కార్యకర్తలతో ఆయన ఈ సభ నిర్వహించనున్నట్లు తెలుస్తోంది. ఈ సభా వేదిక మీద నుంచి కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు జీవన్ రెడ్డి ప్రకటించేందుకు సిద్ధమయ్యారు. కాంగ్రెస్ పార్టీలో తనకు జరుగుతున్న వరుస అవమానాలను.. జీవన్ రెడ్డి ఇప్పటికే వివిధ వేదికల ద్వారా బహిరంగంగా వివరించారు. ఈ నేపథ్యంలో పార్టీని వీడాలని డిసైడ్ అయ్యారు. కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేయడం తథ్యమని పార్టీ ప్రతినిధులకు జీవన్ రెడ్డి స్పష్టం చేశారు. బీఆర్ఎస్ నుంచి ఇప్పటికే జీవన్ రెడ్డికి స్పష్టమై హామీ వచ్చినట్లు సమాచారం.

## వికారాబాద్ జిల్లాలో సర్పంచ్ ఇంటికి నిప్పంటించిన దుండగుడు.. పలువురికి తీవ్ర గాయాలు



**వికారాబాద్ :** వికారాబాద్ జిల్లా పరిగి మండలం రూప్ సింగ్ తాండాలో దారుణం చోటు చేసుకుంది. సర్పంచ్ రమణి బాయి కుటుంబంపై హత్యాయత్నానికి పాల్పడటం స్థాని కంగా కలకలం రేపింది. వివరాల్లోకి వెళ్తే.. అనార్ సింగ్ అనే వ్యక్తి మంగళవారం తెల్లవారుజామున ఇంటి పైకప్పు నుంచి నిప్పంటించడంతో సర్పంచ్‌తో పాటు ఆమె భర్త హన్మంత్ నాయక్, కుమారుడు వెంకటేష్‌లకు తీవ్ర గాయాలయ్యాయి.మరో కుమారుడు శివకు స్వల్ప గాయాలయ్యాయి. గాయపడిన వారి పరిస్థితి విషమంగా ఉండటంతో హైదరాబాద్‌లోని ఓ ప్రైవేటు హాస్పిటల్‌కు తరలించారు. కుటుంబ కలహాలు, ఆస్తి తగాదాలే దాడికి కారణమని సమాచారం. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## ఉద్యోగుల బకాయిల విడుదలపై ప్రభుత్వానికి హైకోర్టు కీలక ఆదేశాలు, డెడ్ లైన్



ఉద్యోగుల బకాయిల పై హైకోర్టు కీలక ఆదేశాలు ఇచ్చింది. చెల్లింపు కు ప్రభుత్వానికి డెడ్ లైన్ ఫిక్స్ చేసింది. రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ అందుకోకుండానే 86 మంది ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగులు చనిపోవటంపై ఆవేదన వ్యక్తం చేసింది. విచారణ వేళ ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి హాజరు కాకపోవటం పైన ఆగ్రహం వ్యక్తం చేసింది. బకాయిల చెల్లింపు కోసం కోర్టును ఆశ్రయించిన పిటీషనర్లకు నిర్దేశించిన సమయం లోగా పేమెంట్ చేయాలని స్పష్టం చేసింది.ఉద్యోగుల బకాయిల పై తెలంగాణ ప్రభు త్వానికి హైకోర్టు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. కోర్టు లో ప్రభుత్వం నుంచి రావాల్సిన పదవీ విరమణ ప్రయోజనాల బకాయిల కోసం రిట్ పిటషన్లు, కోర్టు ధిక్కరణ పిటిషన్లు దాఖలు చేసిన 2600 మంది విశ్రాంత ఉద్యోగులకు.. ఏప్రిల్ 9లోగా బకాయిలు చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ అందుకోకుండానే 86 మంది ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగులు చనిపోవటంపై ఆవేదన వ్యక్తం చేసింది. జస్టిస్ నామవరపు రాజేశ్వర్‌రావు ధర్మాసనం ఈ అంశంపై విచారణ చేపట్టింది. ఆర్థికశాఖ ముఖ్యకార్యదర్శి సందీప్‌కుమార్ సుల్తానియా వ్యక్తిగతంగా విచారణకు హాజరుకావాలని పేర్కొంటూ ఫారం-1 నోటీసు జారీ చేసినప్పటికీ, హాజరుకాకపోవటం ఏమిటని న్యాయమూర్తి ప్రశ్నించారు. అసెంబ్లీ సమావేశాలు ఉండటంతో సందీప్‌కుమార్ రాలేదని ప్రభుత్వ న్యాయవాది తెలియజేశారు. అసెంబ్లీ సమావేశాలు ఉన్నాయని ముందే తెలిసినప్పుడు హైకోర్టులో అప్లికేషన్ దాఖలు చేసి మినహాయింపు తీసుకోవాలి కదా? అని న్యాయమూర్తి పేర్కొన్నారు. ఎంత రాత్రి వంకైనా కోర్టులోనే ఉంటామని.. ఆర్థికశాఖ ముఖ్యకార్యదర్శి హాజరు కావాల్సిందేనని స్పష్టం చేశారు.

## ఉద్యమాన్ని మరింత ఉద్ధృతం చేస్తాం.. బీఆర్ఎస్వీ నేతలు గెల్లు శ్రీనివాస్, తుంగ బాలు హెచ్చరిక



**హైదరాబాద్ :** విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ నిధులు విడుదల చేయాలని బీఆర్ఎస్వీ రాష్ట్ర అధ్యక్షులు గెల్లు శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు తుంగ బాలు డిమాండ్ చేశారు. విద్యారంగంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికై ఇవాళ బీఆర్ఎస్వీ నాయకులు అసెంబ్లీని ముట్టడించారు. దీన్ని అడ్డుకున్న పోలీసులు.. వారిని నాంపల్లి, పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌కు తరలించారు.ఈ సందర్భంగా గెల్లు శ్రీనివాస్, తుంగ బాలు మాట్లాడుతూ.. ఉద్యమాలను అణిచివేయాలని చూడటం దుర్మార్గమైన చర్య అని మండిపడ్డారు. ఇది ప్రజాస్వామ్యం అనిపించుకోదని అన్నారు. ఇది రాజ్యాంగ హక్కులను హరించడమే అని స్పష్టం చేశారు. ఇవాళ రాష్ట్రంలో రేవంత్ సర్కార్ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తుందని మండిపడ్డారు. గురుకులాలను పట్టించుకోవడం లేదని.. ప్రభుత్వ బడులను గాలికి వదిలేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. యూనివర్సిటీల్లో అధ్యాపకుల పోస్టులు భర్తీ చేయాలన్న సోయి కూడా ఈ ప్రభుత్వానికి లేదని వారు విమర్శించారు. నిరుద్యోగుల, విద్యార్థుల సమస్యలపై ప్రభుత్వం సమీక్ష నిర్వహించాలని సూచించారు. సమస్యలు పరిష్కరించకపోతే ఉద్యమాన్ని మరింత ఉద్ధృతం చేస్తామని హెచ్చరించారు.అసెంబ్లీ దగ్గర ఉద్రిక్తతఅసెంబ్లీ ఎదుట ఉద్రిక్తత నెలకొంది. విద్యారంగంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్వీ నాయకులు ఇవాళ అసెంబ్లీ ముట్టడికి యత్నించారు. ఫీజు రియింబర్స్‌మెంట్ నిధులు వెంటనే విడుదల చేయాలని, ఉద్యోగాల భర్తీ చేపట్టాలని డిమాండ్ ధర్నా చేపట్టారు.

## శ్రీరామ నవమి ఎప్పుడు భద్రాచలంలో కల్యాణం ఏ రోజు



**భద్రాద్రి:** భారతీయ సంస్కృతిలో ధర్మానికి ప్రతిరూపమైన శ్రీరామచంద్రుడి జన్మదినం ‘శ్రీరామనవమి’. లోకోద్ధరణ కోసం అయోధ్యలో దశరథ నంద నుడిగా రాముడు అవతరించిన ఈ పర్వదినం, చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక. దేశవ్యాప్తంగా రామనామ స్మరణతో మారుమోగే ఈ వేడుకలు, ముఖ్యంగా దక్షిణ అయోధ్యగా పిలువబడే భద్రాచలంలో అత్యంత వైభవంగా జరగనున్నాయి.చైత్ర శుద్ధ పాడ్యమి (ఉగాది) నుంచే ప్రారంభమైన వసంత నవరాత్రులు నవమి నాటికి పరాకాష్టకు చేరుకుంటాయి. ఈ ఏడాది 2026, మార్చి 27వ తేదీన (శుక్రవారం) భద్రాద్రిలో శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవాన్ని నిర్వహించేందుకు ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. మార్చి 26న నవమి తిథి ప్రవేశించినప్పటికీ, సూర్యోదయ తిథి మరియు వైష్ణవ సంప్ర దాయం ప్రకారం 27నే ప్రధాన వేడుకలు జరగనున్నాయి. భద్రాచలంలోని మిథిలా స్టేడియంలో వేలాదిమంది భక్తుల సమక్షంలో ఉదయం 11:06 గంటల నుంచి మ 1:31 గంటల మధ్య అభిజిత్ లగ్నంలో సీతారాముల కల్యాణం అత్యంత శాస్త్రోక్తంగా జరుగుతుంది. ప్రభు త్వం తరపున ముఖ్యమంత్రి లేదా మం త్రులు స్వామివారికి పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలను సమర్పించడం ఇక్కడి ఆచారం. మరుసటి రోజు, అంటే మార్చి 28న స్వామివారి మహా పట్టాభిషేక మహోత్సవం కన్నుల పండువగా సాగనుంది.భక్తుల కోసం ప్రత్యేక ఏర్పాట్లుఎండ తీవ్రత దృష్ట్యా భక్తుల కోసం చలువ పందిళ్లు, తాగునీరు, మజ్జిగ సౌక ర్యాలను కల్పించారు. కల్యాణాన్ని ప్రత్యక్షంగా చూడలేని భక్తుల కోసం ఆర్టీసీ ద్వారా తలంబ్రాలను నేరుగా ఇంటికే పంపించే ప్రత్యేక విభాగాన్ని కూడా ప్రారంభించారు. భద్రాద్రి రాముడి కల్యాణ తలంబ్రాలను శుభకార్యాల్లో ఉపయోగించుకోవడం భక్తులు మహాభాగ్యంగా భావిస్తారు.ధర్మ స్థాపనకు మార్గదర్శి రాముడి జీవితం కేవలం ఒక పురాణ గాథ మాత్రమే కాదు, అది ఒక సంపూర్ణ జీవన విధానం. పితృవాక్య పరిపాలన, ఏకపత్నీ వ్రతం, ప్రజా రంజక పాలన వంటి ఆదర్శాలతో ‘రామరాజ్యం’ ఎలా ఉండాలో ఆయన చేసి చూపించారు. నేటి సమాజంలో నైతిక విలువలు కాపాడుకోవడానికి రాముడి అడుగుజాడల్లో నడవడం ఎంతో అవసరమని ఆధ్యాత్మిక వేత్తలు ప్రబోధిస్తున్నారు.

## హైదరాబాద్ అభివృద్ధికి ఈ ప్రభుత్వం ఏం చేస్తోంది..



**హైదరాబాద్ :** బీఆర్ఎస్ హయాంలో గత పదేండ్లు హైదరాబాద్‌లో అద్భుతమైన అభివృద్ధి జరిగి ందని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద తెలిపారు. అందుకే హైదరాబాద్ ప్రజలు బీఆర్ఎస్‌కు గొప్ప విజయం అందించారని పేర్కొన్నారు.అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో కేపీ వివేకానంద మాట్లాడుతూ.. హైదరాబాద్ నగర అభివృద్ధికి ఈ ప్రభుత్వం ఏం చేస్తోందని ప్రశ్నించారు. అండర్ పాస్‌ల నిర్మాణానికి ఎంత నిలదీశారు.

# వాల్‌మార్ట్ చేతికి రాజస్థాన్ రాయల్స్: రూ.15,300 కోట్లు, సింగిల్ పేమెంట్: ఎవరీ సోమానీ

ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) 19వ సీజన్ దగ్గరికొచ్చింది. ఈ నెల 28న ప్రారంభం కానుంది. తొలి మ్యాచ్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు- సన్‌రైజర్స్ హైదరాబాద్ (ఎస్ఆర్‌హెచ్) మధ్య జరుగనుంది. ఈ ఐపీఎల్ ఓపెనర్ కు బెంగళూరు ఎం చిన్నస్వామి స్టేడియం ఆతిథ్యాన్ని ఇవ్వనుంది. ప్రస్తుతం 10 జట్లు తమ సన్నాహకాల్లో నిమగ్నం అయ్యాయి. ప్లేయర్లందరూ తమ జట్లతో కలుస్తున్నారు. ముమ్మరంగా ప్రాక్టీస్ సాగిస్తోన్నారు.ఈ పరిణామాల మధ్య రాజస్థాన్ రాయల్స్ చేతులు మారింది. కల్ సోమానీ నేతృత్వంలోని ఓ కన్సార్టియం ఈ ఫ్రాంచైజీని కొనుగోలు చేసింది. 100 శాతం స్టేక్స్ ను తీసుకుంది. అమెరికాకు చెందిన వ్యాపారవేత్త కల్



సోమానీ.. సారథ్యంలోని కన్సార్టియం ఇది. మొత్తం 1.63 బిలియనన్ డాలర్లు పెట్టిన ఈ జట్టును సొంతం చేసుకుంది. మనదేశ కరెన్సీలో దీని విలువ సుమారు 15,300 కోట్ల రూపాయలు. ఈ మొత్తాన్ని సింగిల్ పేమెంట్ గా చెల్లిస్తుంది. ఐపీఎల్ చరిత్రలోనే అతిపెద్ద డీల్.వాల్‌మార్ట్ కుటుంబానికి చెందిన ప్రముఖ అమెరికన్ వ్యాపారవేత్త రాబ్ వాల్టన్, అలాగే హాంప్ కుటుంబం, కల్ సోమానీ కలిసి ఈ కన్సార్టియంను ఏర్పాటు చేశారు. ప్రస్తుత సీజన్ ముగిసిన తర్వాత రాజస్థాన్ రాయల్స్ టీమ్.. వీరి చేతుల్లోకి వెళ్లిపోతుంది. అంతకుముందు సీవీసీ కన్సార్టియం క్యాపిటల్ పార్ట్‌నర్స్ నుండి టోరెంట్ గ్రూప్ గుజరాత్ టైటాన్స్‌లో 67 శాతం వాటాను 5,025 కోట్ల రూపాయలకు కొనుగోలు తెలిసిందే.

# వెండి విలయ తాండవం నిలిచిపోయిన ట్రేడింగ్

బులియన్ మార్కెట్‌లో వెండి ధరలు ఊహించని రీతిలో కుప్పకూలాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో నెలకొన్న ప్రతికూల పవనాలు, ఇన్వెస్టర్ల నుంచి ఎదురైన విపరీతమైన అమ్మకాల ఒత్తిడితో సోమవారం నుంచి వెండి ట్రేడింగ్ అతలాకుతలమైంది. భారతీయ ఫ్యూచర్స్ మార్కెట్‌లో ధరలు భారీగా పడిపోవడంతో ట్రేడింగ్ నిబంధనల ప్రకారం 'లోయర్ సర్క్యూట్' అమలై అమ్మకాలు తాత్కాలికంగా నిలిచిపోవడం మార్కెట్ వర్గాలను విస్మయానికి గురిచేసింది.మల్టీ కమోడిటీ ఎక్స్చేంజ్‌మే నెల డెలివరీకి సంబంధించిన వెండి ఒప్పందాలు ఒకే రోజులో ఏకంగా 9 శాతం మేర క్షీణించాయి. కిలో వెండిపై సుమారు రూ. 20,409 మేర ధర తగ్గడంతో, ప్రస్తుతం ధర రూ. 2,06,363 వద్ద స్థిరపడింది. సాధారణంగా సురక్షిత పెట్టుబడిగా భావించే వెండి, ఈ




స్థాయిలో పతనం కావడం ఇటీవలి కాలంలో ఇదే మొదటిసారి. అంతర్జాతీయ మార్కెట్ అయిన కామెక్స్ లో కూడా వెండి ఫ్యూచర్స్ ఔన్సుకు 9.34 శాతం తగ్గి 63.15 డాలర్ల వద్దకు పడిపోయింది.
పశ్చిమాసియాలో యుద్ధ మేఘాలు కమ్ముకుంటున్నప్పటికీ, వెండికి ఆశించిన స్థాయిలో మద్దతు లభించలేదు.

# సన్‌రైజర్స్ లో కొత్త ముఖం- రూ. కోటిన్నర పెట్టారు

ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) 19వ సీజన్ దగ్గరికొచ్చింది. ఈ నెల 28న ప్రారంభం కానుంది. తొలి మ్యాచ్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు- సన్‌రైజర్స్ హైదరాబాద్ (ఎస్ఆర్‌హెచ్) మధ్య జరుగనుంది. ఈ ఐపీఎల్ ఓపెనర్ కు బెంగళూరు ఎం చిన్నస్వామి స్టేడియం ఆతిథ్యాన్ని ఇవ్వనుంది. ప్రస్తుతం 10 జట్లు తమ సన్నాహకాల్లో నిమగ్నం అయ్యాయి. ప్లేయర్లందరూ తమ జట్లతో కలుస్తున్నారు. ముమ్మరంగా ప్రాక్టీస్ సాగిస్తోన్నారు.ఈ పరిణామాల మధ్య సన్‌రైజర్స్ హైదరాబాద్ కీలక మార్పు చేసింది. ఆస్ట్రేలియా ఆల్‌రౌండర్ జాక్ ఎడ్వర్డ్స్ గాయం కారణంగా టోర్నమెంట్ నుంచి తప్పుకోవడంతో, అతని స్థానంలో ఇంగ్లాండ్ బౌలర్ డేవిడ్ పేన్‌ను జట్టులోకి తీసుకుంది. ఎడ్వర్డ్స్‌ను వేలంలో సన్ రైజర్స్ హైదరాబాద్ మూడు కోట్ల రూపాయలకు దక్కించుకోగా.. 35 సంవత్సరాల డేవిడ్ పేన్‌ను అందులో సగం మొత్తానికి అంటే కోట్లకు కొనుగోలు చేసింది.
డేవిడ్ పేన్.. లెఫ్ట్ ఆర్మ్ సీమర్. ఇంగ్లాండ్ తరపున ఒక వన్డే మాత్రమే ఆడాడు. టీ20 మ్యాచ్ లపై అతనికి పట్టు ఉంది. కేరీర్ ఇప్పటివరకు 233 టీ20 మ్యాచ్‌లలో 21.16 సగటుతో 304 వికెట్లు పడగొట్టిన అనుభవం అతనికి ఉంది. 2022లో నెదర్లాండ్స్‌తో జరిగిన



తన ఏకైక అంతర్జాతీయ మ్యాచ్‌లో ఒక వికెట్ తీశాడు. గ్లౌసెస్టర్‌షైర్‌కు టీ20 క్రికెట్‌లో టాప్ వికెట్ టేకర్ అయిన పేన్ 2024 టీ20 బ్లాస్ట్ టోర్నమెంట్‌లో 17 ఇన్నింగ్స్‌లలో 33 వికెట్లతో అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా నిలిచాడు.
హండ్రెడ్ లీగ్స్ లో వెల్ష్ ఫైర్, బీబీఎల్ లో పెర్త్ స్కార్చర్స్, ఐఎల్టీలో అడిలైడ్ స్ట్రైకర్స్, డెసర్ట్ వైపర్స్ వంటి వివిధ లీగ్‌లలో కూడా ఆడాడు. అతనికి ఉన్న అపార అనుభవాన్ని దృష్టిలో ఉంచుకుని ఐపీఎల్ కోసం జట్టులోకి తీసుకుంది. అతనికి ఇదే తొలి ఐపీఎల్. ఇప్పటివరకు భారత గడ్డపై ఆడిన అనుభవం కూడా లేదు. ఈ నేపథ్యంలో డేవిడ్ పేన్ ఎలా ఆడతాడనేది చర్చనీయాంశమైంది.మరోవైపు కోల్‌కతా నైట్ రైడర్స్ (కేకేఆర్) కూడా తమ జట్టులో ఒక మార్పు చేసింది. గాయపడిన పేస్ బౌలర్ ఆకాష్ దీప్ స్థానంలో ఎడమచేతి వాటం సీమర్ సౌరభ్ దూబేను తీసుకుంది. బేస్ ప్రైజ్ 30 లక్షల రూపాయలకు అతన్ని కొనుగోలు చేసింది. గాయం కారణంగా ఆకాష్ దీప్ ప్రస్తుత సీజన్ నుంచి తప్పుకున్నాడు. అతను ప్రస్తుతం బెంగళూరులోని ఉన్నాడు.

# రేసు గుర్రాన్ని పక్కన పెట్టిన ఆర్సీబీ



ఇండియన్ ప్రీమియర్ లీగ్ 19వ సీజన్ దగ్గరికొచ్చింది. ఈ నెల 28న ప్రారంభం కానుంది. తొలి మ్యాచ్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు- సన్‌రైజర్స్ హైదరాబాద్ (ఎస్ఆర్‌హెచ్) మధ్య జరుగనుంది. ఈ ఐపీఎల్ ఓపెనర్ కు బెంగళూరు ఎం చిన్నస్వామి స్టేడియం ఆతిథ్యాన్ని ఇవ్వనుంది. ప్రస్తుతం 10 జట్లు తమ సన్నాహకాల్లో నిమగ్నం అయ్యాయి. ప్లేయర్లందరూ తమ జట్లతో కలుస్తున్నారు. ముమ్మరంగా ప్రాక్టీస్ సాగిస్తోన్నారు.ఈ పరిస్థితుల మధ్య రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఫాస్ట్ బౌలర్ యష్ దయాళ్ ఈ సీజన్ కు దూరం అయ్యాడు. అతను ఆడట్లేదని ఆర్సీబీ అధికారికంగా ప్రకటించింది. అతను ఇంకా జట్టుతో చేరలేదని, ఈ సీజన్ లో అందుబాటు ఉండట్లేదని తెలిపింది. చిన్నస్వామి స్టేడియంలో జరిగిన ట్రైనింగ్ సెషన్స్ కు కూడా పాల్గొనలేదని స్పష్టం చేసింది. గత ఏడాది ఆర్సీబీ టైటిల్ గెలిచిన జట్టులో కీలక సభ్యుడైన దయాళ్.. ప్రస్తుతం అనేక వివాదాల సుడిగుండంలో చిక్కుకున్నాడు.ఉత్తరప్రదేశ్‌కు చెందిన ఈ క్రికెటర్.. వేర్వేరు రాష్ట్రాల్లో లైంగిక వేధింపులకు సంబంధించిన ఆరోపణలను ఎదుర్కొంటోన్న విషయం తెలిసిందే. దీంతో అతన్ని ఈ సీజన్ కోసం ఆర్సీబీ పక్కన పెట్టింది. అత్యాచారం ఆరోపణలు ఎదుర్కొంటున్న దయాళ్ వ్యక్తిగత కారణాలతో ఈసారి మ్యాచ్ ఆడట్లేదని ఆర్సీబీ డైరెక్టర్ మో బోబాట్ ధృవీకరించారు. దయాళ్ కొన్ని వ్యక్తిగత సమస్యలను ఎదుర్కొంటున్నాడని, ఒప్పందం ప్రకారం జట్టులో ఉన్నప్పటికీ, ఈ సీజన్‌లో పాల్గొనట్లేదని తెలిపారు.
ఘజియాబాద్, జైపూర్ లల్లో అతనిపై లైంగిక వేధింపుల కేసులు నమోదయ్యాయి. వివాహం చేసుకుంటానని చెప్పి లైంగిక దోపిడీకి పాల్పడ్డారని దయాల్‌పై ఆరోపణలు ఉన్నాయి. తప్పుడు హామీల ఆధారంగా బాధితురాలితో సంబంధాన్ని కొనసాగించారని ఈ ఫిర్యాదులో పేర్కొన్నారు.

# సంచలన నిర్ణయం ఇక ప్రతీ మ్యాచ్ కూ స్టేడియంలో ఆ 11 సీట్లు రిజర్వ్..



మరో నాలుగు రోజుల్లో ఐపీఎల్ ) సీజన్ ప్రారంభం కాబోతోంది. తొలి విడతగా జరిగే 20 మ్యాచ్ లకు బీసీసీఐ ఇప్పటికే షెడ్యూల్ ప్రకటించింది. ఈ మ్యాచ్ లు ముగిసేలోపు రెండో విడత మ్యాచ్ ల షెడ్యూల్ కూడా విడుదల కానుంది. దీంతో ఐపీఎల్ లో అన్ని జట్లూ టోర్నీ సన్నాహాల్లో బిజీగా ఉన్నాయి. ఇలాంటి సమయంలో ఈ టోర్నీలో డిఫెండింగ్ ఛాంపియన్ గా బరిలోకి దిగుతున్న రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టు కీలక నిర్ణయం తీసుకుంది.గతేడాది ఐపీఎల్ 2025 టైటిల్ గెల్చుకున్న రాయల్ వేడుకలకు ప్లాన్ చేసింది.

# లాభాల బాటలో వెర్స్ ఇన్నోవేషన్ త్వరలో

స్టాక్ మార్కెట్ లో వెర్స్ ఇన్నోవేషన్ సంచలనాలకు శ్రీకారం చుట్టింది. డైలీహంట్, జోష్, మాగ్‌జటర్, నెక్స్‌వెర్స్ ఏఐ వంటి ప్రముఖ ప్లాట్‌ఫామ్‌లకు మాతృసంస్థ అయిన వెర్స్ ఇన్నోవేషన్స్.. డెవలప్మెంట్, ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత కొత్త దశలోకి ప్రవేశిస్తోంది. త్వరలోనే ఇనిషియల్ పబ్లిక్ ఆఫరింగ్ ను జారీ చేయబోతోంది. డాక్టర్ అనురాగ్ బాత్రా నిర్వహించిన ఇంటర్వ్యూలో వెర్స్ ఇన్నోవేషన్ సహవ్యవస్థాపకులు ఉమంగ్ బేడి దీనికి సంబంధించిన వివరాలను వెల్లడించారు.
నెలకు 300 మిలియన్లకుపైగా వినియోగదారులను ఆకర్షిస్తోంది వెర్స్ ఇన్నోవేషన్స్ లోని ప్లాట్‌ఫామ్స్. గత ఏడాది నగదు వ్యయాన్ని గణనీయంగా తగ్గించింది.బ్రేక ఈవెన్‌కు చేరువ అవుతోంది.ఈ క్రమంలో కొత్త రంగాలకు తన పెట్టుబడులను విస్తరిస్తోంది. దేశీయ స్టార్టప్ రంగంలో ఇటువంటి సుస్థిరభివృద్ధి సాధించిన టాప్ సంస్థల్లో ఒకటిగా నిలిచింది. ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ ఇప్పుడు వెర్స్ బిజినెస్ స్ట్రాటజీలో కీలక పాత్ర పోషిస్తోంది. కంపెనీ తన కంటెంట్, అడ్వర్టైజింగ్, ఆపరేషనల్ స్టాక్ అంతటా ఏఐని విస్తృతంగా వినియోగిస్తోంది. కంటెంట్ జనరేషన్, మోడరేషన్, పర్సనలైజేషన్ వంటి ప్రక్రియలను ఆటోమేట్ చేస్తోంది. ఈ ఏఐ వల్ల ఆయా ప్లాట్‌ఫామ్ సామర్థ్యం గణనీయంగా మెరుగుపడుతుందని వెర్స్ ఇన్నోవేషన్స్ యాజమాన్యం బలంగా విశ్వసిస్తోంది. వెర్స్ కొత్త ఏఐ- ఆధారిత టూల్స్ ను కూడా నిర్మిస్తోంది. ఇందులో అడ్వర్టయిజర్ల రాబడిని మెరుగుపరిచేందుకు ఉద్దేశించిన యాడ్-టెక్ ప్లాట్‌ఫామ్, జనరేటివ్ ఏఐ-ఆధారిత కంటెంట్ సొల్యూషన్స్ వంటివి ఉన్నాయి. ఇవి- పెట్టుబడులు సామర్థ్యాన్ని పెంచడమే కాకుండా కొత్త ఆదాయ మార్గాలను సృష్టిస్తాయి.



సంస్థను మరిన్ని లాభాలు సాధించేలా, వృద్ధి దశకు బాటలు వేస్తాయి.భారత డిజిటల్ ఆర్థిక వ్యవస్థకు సంబంధించిన నిర్మాణాత్మక వాస్తవాలను ఈ సందర్భంగా ఉమంగ్ బేడి ప్రస్తావించారు. దేశంలో భారీ సంఖ్యలో వినియోగదారులు పరిమితమైందని అన్నారు.

# రాజస్థాన్ రాయల్స్‌కు భారీ ధర.. వాటాదారుడే కొత్త బాస్

ఐపీఎల్ పంతొమ్మిదో సీజన్ ఆరంభానికి ముందే రాజస్థాన్ రాయల్స్ కొనుగోలు ప్రక్రియ ముగిసింది. మొదటి సీజన్ విజేతగా నిలిచిన రాజస్థాన్ ఫ్రాంచైజీకి వేలంలో భారీ ధర దక్కింది. ఇన్నాళ్లు ఫ్రాంచైజీ వాటాదారుల్లో ఒకరైన కల్ సమానీరాజస్థాన్ జట్టును కొనేశాడు. రూ.1.5 లక్షల కోట్లకు అతడు ఆర్ఆర్‌ను హస్తగతం చేసుకున్నాడు. ఫ్రాంచైజీకి చెందిన వంద శాతం షేర్లు కొన్న సమానీ పంతొమ్మిదో సీజన్ నుంచి రాజస్థాన్ యజమాని హోదాలో కీలక నిర్ణయాలు తీసుకోనున్నాడు.
ఐపీఎల్ ఆరంభ సీజన్ విజేతగా చరిత్ర సృష్టించిన రాజస్థాన్ రాయల్స్ యాజమాన్యం మారింది. ఊహించినట్టుగానే ఫ్రాంచైజీకి వేలంలో భారీ ధర దక్కింది. రాజస్థాన్ జట్టు వాటాదారుల్లో ఒకరైన కల్ సొమానీ 1.6 బిలియన్ డాలర్లు (భారతీయ కరెన్సీలో రూ.1.5లక్షల కోట్లు) ఫ్రాంచైజీని సొంతం చేసుకున్నాడు. చివరిదాకా పోటీపడిన టైమ్స్ గ్రూపుకంటే ఎక్కువ ధరతో సొమానీ టీమ్‌ను




దక్కించుకున్నాడు.ఐపీఎల్‌లో కొత్త యజమాని అమెరికాలోని అరిజోనాకు చెందిన కల్ సోమానీకి గోల్ఫ్ అన్నా క్రికెట్ అన్నా చాలా ఇష్టం. మోటార్ సిటీ గోల్ఫ్ క్లబ్ వ్యవస్థాపకుల్లో ఒకరైన సొమానీ రాజస్థాన్ రాయల్స్‌లో వాటా కొన్నాడు. 2026 ఎడిషన్ తర్వాత ఫ్రాంచైజీని అతడు కొనాలనుకున్నాడు. కానీ, వాటాదారులంతా ముందుగానే అమ్మకానికి పెట్టడంతో తానే దక్కించుకోవాలని సొమానీ భావించాడు.

# ఐపీఎల్ కెప్టెన్లతో బీసీసీఐ భేటీ.. చర్చకు రానున్న కీలక అంశాలివే..

క్రికెట్ అభిమానులకు వేసవి వినోదాన్ని పంచేందుకు ఐపీఎల్ సిద్ధమవుతోంది. పంతొమ్మిదో సీజన్‌కు మరో నాలుగు రోజులే ఉంది. టోర్నీ సమీపిస్తున్నందున పది జట్ల కెప్టెన్లతో భారత క్రికెట్ నియంత్రణ మండలి సమావేశం నిర్వహించనుంది. మార్చి 25(బుధవారం) ఐపీఎల్ కెప్టెన్లతో భేటీ సాయంత్రం 4 గంటలకు జరుగనుది. ఈ సందర్భంగా బీసీసీఐ, పది జట్ల సారథుల మధ్య పలు కీలక అంశాలు చర్చకు వచ్చే అవకాశముంది.ఐపీఎల్ పంతొమ్మిదో సీజన్ తొలి దశ మ్యాచ్‌లు మార్చి 28 నుంచి ప్రారంభం కానున్నాయి. దాంతో, పది జట్ల ఆటగాళ్లు నెట్స్ ప్రాక్టీస్, సన్నాహక ప్రాక్టీస్ మ్యాచ్‌లతో బిజీగా గడుపుతున్నారు. మెగా ఈవెంట్‌కు మరో నాలుగు రోజులే ఉన్నందున అందరు కెప్టెన్లతో బీసీసీఐ భేటీ అవ్వనుంది. మార్చి 25 (బుధవారం) సాయంత్రం పది జట్ల సారథులతో బీసీసీఐ కీలక అంశాలపై చర్చించనుంది. క్రిక్‌బజ్ కథనం ప్రకారం సాయంత్రం 4 గంటల




నుంచి 6 గంటల వరకూ కెప్టెన్లతో సమావేశం ఉంటుందని మంగళవారమే ఫ్రాంచైజీలకు సమాచారం వెళ్లింది. బీసీసీఐ మ్యాచ్ రిఫరీలు జవగళ్ శ్రీనాథ్, నితిన్ మీనన్, అంపైర్ ప్యానెల్ సభ్యులు కెప్టెన్లతో మాట్లాడనున్నారు. ఈ సందర్భంగా ఇన్నింగ్స్ టైమర్(60 సెకన్లు), ఇంపాక్ట్ ప్లేయర్ నిబంధన, కంకషన్ సబ్‌స్టిట్యూట్, ఒక ఓవర్లో రెండు బౌన్సర్లు, బ్యాట్ చెకింగ్, బంతిని మార్చడం, రానున్నాయి.

# ‘ధురంధర్ 2’పై రజనీకాంత్ ప్రశంసల వర్షం.. ఎమోషనల్ అయిన చిత్ర దర్శకుడు



బాలీవుడ్‌లో సంచలన విజయాన్ని నమోదు చేసిన ‘ధురంధర్ 2’ సినిమాపై ఇండియన్ సూపర్ స్టార్ రజనీకాంత్ ప్రశంసల వర్షం కురిపించారు. రణవీర్ సింగ్ హీరోగా, ఆదిత్య ధర్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ స్పై యాక్షన్ థ్రిల్లర్ బాక్సాఫీస్ వద్ద దూసుకుపోతున్న తరుణంలో తలైవా చేసిన కామెంట్స్ ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతున్నాయి. రజనీకాంత్ సోషల్ మీడియా వేదికగా స్పందిస్తూ, దర్శకుడు ఆదిత్య ధర్‌ను “బాక్సాఫీస్ కా బాప్” అంటూ కొనియాడారు. ‘ధురంధర్ 2’ ఒక అద్భుతమైన సినిమా అని, ప్రతి భారతీయుడు తప్పకుండా చూడాల్సిన చిత్రమని ఆయన పేర్కొన్నారు. సూపర్ స్టార్ నుంచి వచ్చిన ఈ ప్రశంసలు మూవీ టీంకు మరింత ఉత్సాహాన్ని ఇచ్చాయి. వీశీజఱవం రజనీకాంత్ కామెంట్స్‌కు దర్శకుడు ఆదిత్య ధర్ భావోద్వేగంగా స్పందించారు. మేమంతా రజనీకాంత్‌ను ఒక బెంచ్‌మార్క్‌గా చూస్తూ పెరిగాం. వినోదానికి ఆయనే అసలైన నిర్వచనం. దశాబ్దాలుగా ప్రేక్షకులను అలరిస్తూ ఇప్పటికీ అదే స్టైల్, గ్రేస్‌తో మ్యాజిక్ చేస్తున్న ఆయన నుంచి ప్రశంసలు రావడం నా జీవితంలోనే అతిపెద్ద గౌరవం అని తెలిపారు. అలాగే మమ్మల్ని పెద్ద కలలు కనేలా ప్రేరేపించిన వ్యక్తి నుంచి వచ్చిన ఈ అభినందనలు ఒక వరంలాంటివి అంటూ తన ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఇప్పటికే ‘ధురంధర్ 2’ భారీ వసూళ్లతో బాక్సాఫీస్‌ను షేక్ చేస్తోంది. దేశీయంగా మాత్రమే కాకుండా ఓవర్సీస్ మార్కెట్‌లో కూడా ఈ చిత్రం సత్తా చాటుతోంది. భారీ ఓపెనింగ్స్‌తో ప్రారంభమైన ఈ సినిమా, రోజురోజుకు కొత్త రికార్డులను నమోదు చేస్తూ దూసుకుపోతోంది. ఇప్పుడు రజనీకాంత్ వంటి లెజెండరీ స్టార్ నుంచి వచ్చిన ప్రశంసలతో ఈ సినిమాపై హైప్ మరింత పెరిగింది.

# పవన్ కళ్యాణ్ దేవా కట్టా మూవీ రూమర్స్.. అదొక అద్భుతమైన కల అంటూ దర్శకుడి కామెంట్

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ తాజా చిత్రం ‘ఉస్తాద్ భగత్ సింగ్’ బాక్సాఫీస్ వద్ద ఆశించిన స్థాయి ప్రభావం చూపలేకపోయిన నేపథ్యంలో, ఆయన తదుపరి ప్రాజెక్టులపై చర్చలు జోరుగా సాగుతున్నాయి. ఇదే సమయంలో, పవన్ కళ్యాణ్ , దర్శకుడు దేవా కట్టా కాంబినేషన్‌లో కొత్త సినిమా రాబోతోందనే వార్తలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. ఈ రూమర్స్‌పై స్పందించిన పవన్ కళ్యాణ్ క్రియేటివ్ టీమ్, ప్రస్తుతం ఆయన ఎలాంటి కొత్త సినిమాలకు సంతకం చేయలేదని స్పష్టం చేసింది. ఇప్పటికే కమిట్ అయిన ప్రాజెక్టులు పూర్తి చేయడంపైనే ఆయన దృష్టి పెట్టినట్లు వెల్లడించింది. ముఖ్యంగా 2’తో పాటు మిగిలిన సినిమాలను పూర్తి చేయడంపై దృష్టి సారించినట్లు పేర్కొన్నారు. అయితే దేవా కట్టాతో సినిమా గురించి వస్తున్న వార్తల్లో ఎలాంటి నిజం లేదని, భవిష్యత్తులో కొత్త ప్రాజెక్టులపై అధికారిక సమాచారం ఉంటే మాత్రమే ప్రకటిస్తామని పవన్ టీమ్ క్లియర్‌గా తెలిపింది. వీశీజఱవం

ఇక ఈ వార్తలపై దర్శకుడు దేవా కట్టా కూడా స్పందించారు. అసలు ఈ రూమర్స్ ఎలా



వచ్చాయో నాకు తెలియదు. పవన్ కళ్యాణ్‌తో పని చేయడం నా చిరకాల కోరిక. గతంలో నేను తెరకెక్కించిన ‘రిపబ్లిక్’ సినిమాను కూడా ఆయనను దృష్టిలో పెట్టుకుని సిద్ధం చేశాను అని తెలిపారు. అయితే ప్రస్తుతం ఎలాంటి ప్రాజెక్ట్ ఫిక్స్ కాలేదని, సరైన కథ దొరికితే భవిష్యత్తులో కలిసి పని చేసే అవకాశం ఉందని చెప్పారు. దేవా కట్టా ప్రస్తుతం రాజకీయ నేపథ్యం లేని కొత్త కథపై పనిచేస్తున్నట్లు వెల్లడించారు. తన తదుపరి సినిమా పూర్తిగా భిన్నంగా ఉండబోతుందని సంకేతాలు ఇచ్చారు.

# అదుర్స్ 2 లేనట్టే.. వివి వినాయక్



టాలీవుడ్ బాక్సాఫీస్‌ను షేక్ చేసిన స్టార్ డైరెక్టర్లలో లిస్టులో టాప్‌లో ఉంటాడు వివి వినాయక్. చిరంజీవి, ఎన్టీఆర్, బాలకృష్ణ, వెంకటేశ్, ప్రభాస్‌తోపాటు లీడింగ్ హీరోలతో సినిమాలు చేసి టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా నిలిచాడు. వివి వినాయక్ ఫిల్మోగ్రఫీలో ప్రముఖంగా చెప్పుకోవాల్సిన సినిమా అదుర్స్. జూనియర్ ఎన్టీఆర్‌లోని అన్ని యాంగిల్స్‌ను వాడుకొని సిల్వర్ స్క్రీన్‌పై ఓ వైపు కడుపుబ్బా నవ్విస్తూ.. మరోవైపు యాక్షన్ ఎలిమెంట్స్‌తో దుమ్ముదులిపేశాడు. వీశీజఱవం తారక్ కెరీర్‌లో వన్ ది బిగెస్ట్ హిట్‌గా నిలిచిన అదుర్స్ సినిమాను ఎంజాయ్ చేయని మూవీ లవర్ ఉండరంటే అతిశయోక్తి కాదు. అయితే ఈ క్రేజీ సినిమాకు సీక్వెల్ ఎప్పుడొస్తుందా..? ఇప్పటికే తారక్ అభిమానులతోపాటు సినీజనాలు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. అయితే అదుర్స్ 2పై ఓ ఈవెంట్‌లో కుండబద్దలు కొట్టేశాడు వివి వినాయక్. పాపులర్ రైటర్ కమ్ ప్రొడ్యూసర్ కోన వెంకట్ అడిగిన ప్రశ్నకు అక్కడితో పూర్తయ్యిందన్నాడు .

# దివ్యాంగులకు అండగా “పెద్ది” సినిమా నిర్మాత వెంకట సతీష్ కిలారు

సినిమా ప్రపంచం కేవలం వినోదానికి మాత్రమే పరిమితం కాదు... సమాజంపై ప్రభావం చూపించే శక్తిని కూడా కలిగి ఉంటుంది. ఆ భావనను కార్యరూపంలో చూపిస్తూ ముందుకు సాగుతున్న నిర్మాణ సంస్థగా “వ్రిద్ధి సినిమాస్” ప్రత్యేక గుర్తింపును సంపాదిస్తోంది. ఈ సంస్థ అధినేత, నిర్మాత కిలారు వెంకట సతీష్ సామాజిక సేవలో చూపిస్తున్న చొరవ ఇప్పుడు టాలీవుడ్‌లో ప్రశంసలు అందుకుంటోంది. ఆంధ్రప్రదేశ్ లోని ప్రకాశం జిల్లా అద్దంకి నియోజకవర్గంలో ఆంధ్రప్రదేశ్ విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ నిర్వహించిన కార్యక్రమంలో వ్రిద్ధి సినిమాస్ ఆధ్వర్యంలో దివ్యాంగులకు 21 ట్రై సైకిళ్లు పంపిణీ చేశారు. మంత్రి గొట్టిపాటి చేతుల మీదుగా ఈ ట్రై సైకిళ్లు లబ్ధిదారులకు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. “సినిమా నిర్మాణంతో పాటు సామాజిక బాధ్యతను కూడా తీసుకోవడం అభినందనీయం. వ్రిద్ధి సినిమాస్ అధినేత వెంకట సతీష్



కిలారు నిజంగా ఆదర్శం” అని ప్రశంసించారు. ఇక సినిమాల విషయానికి వస్తే... వ్రిద్ధి సినిమాస్ బ్యానర్‌పై మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ హీరోగా రూపొందుతున్న భారీ చిత్రం ‘పెద్ది’ ప్రస్తుతం ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారింది. దర్శకుడు బుచ్చిబాబు సానా తెరకెక్కిస్తున్న ఈ చిత్రంలో బాలీవుడ్ హీరోయిన్ జాన్వీ కపూర్, కన్నడ స్టార్ శివ రాజ్‌కుమార్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ సినిమా ఏప్రిల్ 30న ప్రపంచవ్యాప్తంగా విడుదలకు సిద్ధమవుతోంది. అంతేకాకుండా నటసింహం నందమూరి బాలకృష్ణ హీరోగా దర్శకుడు గోపీచంద్ మలినేని తెరకెక్కిస్తున్న ఎన్‌బీకే 111 చిత్రాన్ని కూడా వ్రిద్ధి సినిమాస్ నిర్మించడం విశేషం. ఓ వైపు వ్రిద్ధి సినిమాస్ నిర్మిస్తున్న చిత్రాలు ప్రేక్షకుల్లో ఆసక్తిని రేకెత్తిస్తుండగా.. మరోవైపు సంస్థ చేపడుతున్న సేవా కార్యక్రమాలు మరింత గౌరవాన్ని తెచ్చిపెడుతున్నాయి. నిర్మాత కిలారు వెంకట సతీష్ తీసుకుంటున్న ఈ ద్వంద్వ బాధ్యత ఆయనను కేవలం నిర్మాతగానే కాకుండా సమాజానికి అండగా నిలిచే వ్యక్తిగా నిలబెడుతోంది. మొత్తంగా చూస్తే, వ్రిద్ధి సినిమాస్ తీసుకున్న దిశ “సినిమా అంటే కేవలం తెరమీద కథ కాదు... సమాజంలో మార్పు తీసుకురాగల శక్తి” అనే భావనను మరోసారి గుర్తు చేస్తోంది. నిర్మాత కిలారు వెంకట సతీష్ వినోదం , సామాజిక బాధ్యత అనే రెండు మార్గాలను సమన్వయం చేస్తూ తనదైన ముద్ర వేస్తున్నారు. వరుసగా భారీ ప్రాజెక్టులతో పాటు సామాజిక సేవా కార్యక్రమాల్లోనూ ముందుండటం ద్వారా ఈ సంస్థ ప్రత్యేక గుర్తింపును తెచ్చుకుంటోంది.

# హాలీవుడ్ సినిమాలో హృతిక్ ర్యాన్ గోస్లింగ్‌తో గ్రీక్ గాడ్




హాలీవుడ్ స్టార్ హీరో ర్యాన్ గోస్లింగ్‌మరియు బాలీవుడ్ గ్రీక్ గాడ్ హృతిక్ రోషన్ ఒకే ఫ్రేమ్‌లో కనిపిస్తే ఎలా ఉంటుంది? సరిగ్గా అదే ఇప్పుడు జరిగింది. సైన్స్ ఫిక్షన్ నవల ‘ప్రాజెక్ట్ హెయిల్ మేరీ’ (గ్రతీశీయవష్ ఖఱఅశ్రీ మ్ఱతీఎ) సినిమాగా రూపొందుతున్న నేపథ్యంలో, ఈ ఇద్దరు దిగ్గజ నటులు ముఖాముఖి చర్చించుకోవడం సినిమా వర్గాల్లో సెన్సేషన్ సృష్టిస్తోంది. ర్యాన్ గోస్లింగ్ ప్రధాన పాత్రలో నటిస్తున్న ఈ సినిమా మార్చి 26న ప్రేక్షకుల ముందుకు రాబోతుండగా.. ఈ సినిమా ప్రమోషన్స్‌లో మూవీ విశేషాల గురించి చర్చించేందుకు హృతిక్ రోషన్‌తో కలిసి ర్యాన్ గోస్లింగ్ చేసిన ఒక వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఈ చర్చలో సినిమా మేకింగ్, అంతరిక్ష పరిశోధనలు మరియు నటనలోని లోతుపాతుల గురించి ఆసక్తికరమైన విషయాలను వారు పంచుకున్నారు. కాగా ఈ వీడియోను మీరు కూడా చూసేయండి

# 2007లో సినీ వజ్రోత్సవ వేడుకల్లో చిరంజీవిమోహన్‌బాబు మాటల యుద్ధం



తెలుగు సినీ పరిశ్రమకు 75 సంవత్సరాలు పూర్తికావడంతో వజ్రోత్సవ వేడుకలను 2007లొ నిర్వహించారు. వజ్రోత్సవ వేడుకలు అనగానే ఇప్పటికీ సినీ ప్రియులకు, ప్రజలకు అక్కడ జరిగిన గొడవే గుర్తుకొస్తుంది. ప్రధానంగా చిరంజీవి, మోహన్ బాబు మధ్య జరిగిన మాటల యుద్ధం సంచలనాన్ని కలిగించింది. వేడుకల్లో భాగంగా నటీనటులకు అవార్డుల ప్రదానం, సత్కారాలు జరుగుతున్నాయి. ఆ సమయంలో వేదికపై ఉన్న మోహన్ బాబు మాట్లాడుతూ, కొందరు నటులు తమను తాము ‘లెజెండ్స్’ అని, ‘అతిరథ మహారథులు’ అని పిలిపించుకుంటున్నారని, కానీ నిజమైన లెజెండ్స్ ఎవరో అందరికీ తెలుసని పరోక్షంగా చిరంజీవిని ఉద్దేశించి కామెంట్స్ చేశారు. ముఖ్యంగా తెలుగు సినీ పరిశ్రమలో క్రమశిక్షణ, సీనియారిటీ గురించి ఆయన మాట్లాడిన తీరు తీవ్ర వివాదానికి దారితీసింది. చిరంజీవి కౌంటర్ ఇచ్చారుమోహన్ బాబు వ్యాఖ్యలకు చిరంజీవి స్టేజ్ పైనే చాలా హుందాగా, అంతే ఘాటుగా కౌంటర్ ఇచ్చారు. ‘కొందరు కావాలనే వివాదాలు సృష్టిస్తున్నారు. వజ్రోత్సవాలు లాంటి శుభకార్యంలో ఇలాంటి మాటలు సరికావు’ అన్నారు. అభిమానుల మధ్య కూడా ఈ గొడవ ఉద్రిక్తతకు దారితీసింది. మోహన్ బాబు వ్యాఖ్యల పట్ల పవన్ కళ్యాణ్ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. వేదికపై మోహన్ బాబు మాట్లాడుతున్నప్పుడు పవన్ కళ్యాణ్ సీటులో నుంచి లేచి వెళ్ళిపోవడానికి ప్రయత్నించడం అప్పట్లో కెమెరాల్లో రికార్డ్ అయ్యింది.

ఈ వేడుకల నిర్వహణలో బాలకృష్ణ చురుగ్గా పాల్గొన్నారు. అయితే సీటింగ్ అరేంజ్మెంట్స్, ఎవరికి ప్రాధాన్యత ఇవ్వాలనే విషయంలో నందమూరి, మెగా క్యాంప్‌ల మధ్య చిన్న చిన్న మనస్పర్థలు చోటుచేసుకున్నాయంటూ వార్తలు వచ్చాయి. ఈ వేడుకలు పరిశ్రమ ఐక్యతను చాటాల్సింది పోయి, అగ్ర హీరోల మధ్య ఉన్న విభేదాలను బహిర్గతం చేశాయని విమర్శలు వచ్చాయి. అయితే, కొన్నేళ్ల తర్వాత ‘మా’ డైరీ ఆవిష్కరణలో చిరంజీవి, మోహన్ బాబు ఒకరినొకరు ఆలింగనం చేసుకుని, “మేము బ్రదర్స్ లాంటి వాళ్లం, ముగింపు పలికారు.

# ధురంధర్2 సూపరంట..పవన్ కల్యాణ్ సినిమా గురించి నోరు తెరవని మన ‘భజన’ హీరోలు

‘పొరుగింటి పుల్లకూర రుచి’ అన్న సామెత తెలుగు సినీ పరిశ్రమలో మరోసారి నిజమైంది. బాలీవుడ్ యాక్షన్ స్పై థ్రిల్లర్ ‘ధురంధర్ 2’ చూసి మన టాలీవుడ్ స్టార్ హీరోలు మురిసిపోతున్నారు. ప్రశంసలు కురిపిస్తున్నారు. అదేదో అద్భుతమని, ఆకాశం నుంచి, వేరే గ్రహం నుంచి దిగివచ్చినట్లుగా అన్న రీతిలో మాట్లాడుతున్నారు. ఆ సినిమా దర్శకుడు ఆదిత్య ధర్ మేకింగ్‌ను, ఆ సినిమాలోని యాక్షన్‌ను ఆకాశానికి ఎత్తుతూ సోషల్ మీడియాలో ప్రశంసల జల్లు కురిపిస్తున్నారు. అయితే, ఇదే సమయంలో తమ తోటి హీరో, పవర్ స్టార్ పవన్ కల్యాణ్ సినిమా విడుదలైనప్పుడు మాత్రం ఒక్క స్టార్ హీరో కూడా కనీసం స్పందించలేదు. అంటే వీరంతా కేవలం ‘భజన’కే పరిమితమయ్యారా? అనిపిస్తోంది.

అదిరిపోయిందంటూ కితాబులు‘ధురంధర్2’ పై మన టాలీవుడ్ హీరోలు ఏమన్నారంటే.. ఈ చిత్రాన్ని ఖచ్చితత్వంతో కూడిన విస్ఫోటనం అని వర్ణిస్తూ మహేష్ బాబు ఈ చిత్ర యూనిట్‌ను అభినందించారు. ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ తన సొంత థియేటర్లలో మొదటి రోజే ఈ సినిమాను చూసి మేకింగ్ వాల్యూస్ అదిరిపోయాయంటూ కితాబిచ్చారు. ఈ సినిమాను ఒక ‘బ్లాస్టింగ్ ఎక్స్‌పీరియన్స్’ అని రవితేజ, జూనియర్ ఎన్టీఆర్, రామ్ చరణ్, విజయ్ దేవరకొండ వంటి యువ హీరోలు కూడా అభివర్ణించారు. దర్శకుడి ప్రతిభను కొనియాడారు. అన్యభాషా చిత్రాలను ప్రోత్సహించడం మంచిదే, కానీ సొంత ఇండస్ట్రీకి చెందిన పెద్ద సినిమాపై మౌనం పాటించడం, కనీసం నోరు తెరిచి మాట్లాడకుండా ఉండటం సినీ ప్రియులను




కలిచివేస్తోంది. పవన్ కల్యాణ్ నటించిన తాజా చిత్రం విడుదలైనప్పుడు టాలీవుడ్ పెద్దలెవరూ సోషల్ మీడియా వేదికగా ఒక్కరు కూడా విష్ చేయలేదు. అదే సమయంలో ధురంధర్ 2ను పొగిడేందుకు మాత్రం ఒకర్ని మించి మరొకరు పోటీపడ్డారు. వీరంతా పవన్ సినిమా విషయంలో ఎందుకు స్పందించడం లేదన్నది మిలియన్ డాలర్ల ప్రశ్న. బాలీవుడ్ సినిమాలకు ఇచ్చే బిల్డప్, మన స్టార్ హీరోల సినిమాలకు ఇవ్వకపోవడం ‘పొరుగు ఇండస్ట్రీ’ మోజును స్పష్టం చేస్తోందని నెటిజన్లు విమర్శిస్తున్నారు. అదే తమిళనాడులోకానీ, కర్ణాటకలోకానీ హీరోలైనా, అభిమానులైనా ఇలా వ్యవహరిస్తారా? వారి సొంత హీరోలకే ప్రాధాన్యతనిస్తారు. “బాలీవుడ్ దర్శకుడు ఆదిత్య ధర్ కనిపిస్తున్నాడు కానీ, మన పవన్ కల్యాణ్ కష్టపడి తీసిన సినిమా కనిపించడం లేదా?” అంటూ పవన్ అభిమానులు ప్రశ్నిస్తున్నారు. ఇండస్ట్రీలో ఐక్యత కేవలం మాటలకే పరిమితమా? లేక రాజకీయ సమీకరణాలేమైనా అడ్డు పడుతున్నాయా? అన్న అనుమానాలు కూడా ఇప్పుడు వ్యక్తమవుతున్నాయి.

Printed by SREE SESHA SAI ENTERPRISES Published by KANDADI MAHENDER REDDY on behalf of KANDADI MAHENDER REDDY, printed at MEDCHAL MALKAJGIRI and published at Flat no.101, Ushodaya Towers, IDA Jeedimetla, Quthbullapur editor KANDADI MAHENDER REDDY, RNI NO ; TGTEL/25/A0880, CONTACT : 94906 17666, 9490617567